పీఎం విశ్వకర్మ పథకం అప్లికేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి

• జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

నవతెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్



గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకంపైన అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం అప్లికేషన్లు 5,479 వచ్చాయని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ గణేష్‌రాం కలెక్టర్‌కి తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం విశ్వకర్మ పథక అప్లికేషన్లు ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ గ్రామపంచాయతీ స్థాయిలో డీపీఓ దేవకిదేవి, మున్సిపల్ స్థాయిలలో పీడీ-మెప్మా హన్మంత్ రెడ్డి పూర్తి చేసెలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫీల్డ్ వెరిఫికేషన్‌లో ఇంటింటికీ తిరిగి అన్ని వివరాలు సేకరించాలన్నారు. ఫీల్డ్ వెరిఫికేషన్ అయ్యాక ఆయా స్టేజీలలో ఉన్న అప్లికేషన్లు, జిల్లా స్థాయిలో సైతం వేగంగా పూర్తి చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి (ఇంచార్జి) జగత్ కుమార్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్యా, ఈడీఎం ఆనంద్, డిస్ట్రిక్ట్ కామన్ సర్వీస్ సెంటర్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గౌరవెల్లి ప్రాజెక్ట్ పెండింగ్ పనులకు నిధులు

• క్యాబినెట్ నిర్ణయం పై మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్




గౌరవెల్లి ప్రాజెక్ట్ పెండింగ్ పనుల పూర్తి కోసం రూ.437 కోట్లు విడుదలకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. హుస్నాబాద్ రైతాంగ చిరకాల స్వప్నం నెరవేరడం కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్ష వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహచర క్యాబినెట్ మంత్రులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి కోసం క్యాబినెట్లో బడ్జెట్ కేటాయించడానికి కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

డ్రగ్స్ మత్తులో.... యువత చిత్తు

- స్కూల్స్, కళాశాల అడ్డాగా విక్రయాలు
- గుట్టుగా కిల్లి, టీ కొట్లల్లో అమ్మకం
- యదేచ్ఛగా గంజాయి, డ్రగ్స్ రవాణా
- పాడుబడ్డ బంగ్లాల్లో తయారీ, తాగుడు
- 'నషా ముక్త్ భారత్ పఖ్వారా' కార్యక్రమానిక శ్రీకారం
- కలెక్టర్, ఎస్పీ నేతృత్వంలో జిల్లా స్థాయి కమిటీ
- ఉక్కు పాదం మోపకపోతే రేపటి భవిత అందకారం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

డ్రగ్స్ మత్తులో యువత చిత్తవుతోంది. గంజాయి, హెరాయిన్, వంటి డ్రగ్స్ విచ్చలవిడిగా విక్రయాలు, యదేచ్ఛగా రవాణా సాగుతోంది. స్కూల్స్, కళాశాల అడ్డాగా కిల్లీ, టీ కొట్టుల్లో లభ్యమవుతోంది. వాహన తనిఖీల్లో ఎక్కడో ఓ చోట గంజాయి, డ్రగ్స్ పట్టుపడుతునే ఉంది. ఫార్మా కంపెనీలున్న పారిశ్రామిక వాడల్లోని పాడుబడ్డ బంగ్లాల్లో డ్రగ్స్ తయారీ సాగుతోంది. పట్టణాల్లో నిర్మాణుష్య ప్రాంతాల్ని అడ్డాగా చేసుకుని గంజాయి, ఇతర డ్రగ్స్ సేవిస్తూ యువత తమ ఉజ్వల భవితను పాడు చేసుకుంటుంది. ఇప్పటికే అనేక మంది మత్తుకు బానిసలై జీవితాల్ని చిద్రం చేసుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో డ్రగ్స్ ఫ్రీ జిల్లా మార్చడమే లక్ష్యంగా సంగారెడ్డి జిల్లాలో నార్కొటిక్ అనాల్సిస్ బ్రాంచ్‌ను ఏర్పాటు చేశారు. కలెక్టర్, ఎస్పీ నేతృత్వంలో కమిటీ వేశారు. 'నషా ముక్త్ భారత్ పఖ్వారా' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వివిద శాఖలు సమన్వయంతో డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపితే మంచి ఫలితాలు సాధించడం కష్టమేమీ కాదని సామాజిక సంఘాలు బావిస్తున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏదో ఒక మూలన గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు పట్టుపడుతున్న ఉదంతాలు చూస్తున్నాం. ముఖ్యంగా ఫార్మా కంపెనీలున్న పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న సంగారెడ్డి జిల్లాలో డ్రగ్స్ తయారీ, రవాణా, విక్రయాలు అధికంగా సాగుతున్నాయి. అక్కడక్కడ గంజాయిని అంతర్ పంటగా సాగు చేస్తున్న సంఘటనలూ వెలుగు చూశాయి. ఒకప్పుడు గంజాయికి మారుపేరుగా ఉన్న నారాయణఖేడ్, జహీరాబాద్ ప్రాంతాల్లో మళ్లీ పాత ఆనవాళ్లు చోటు చేసుకుంటున్నాయి. పటాన్‌చెరు, సంగారెడ్డి పరిసర ప్రాంతాల్లోనూ డ్రగ్స్ తయారీ, రవాణా, విక్రయాల తంతు గుట్టుగా సాగుతోంది. హత్నూర, పాశమైలారం, బొల్లారం, బొంతపల్లి వంటి పారిశ్రామిక వాడల్లో ఫార్మా కంపెనీలున్నాయి. వీటి బేష్‌డ్‌గా కొందరు ఫార్మా నిపుణులు డ్రగ్స్ తయారీ చేస్తూ ఇటీవల పట్టుపడ్డారు. మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దు ప్రాంతాల మీదుగా జిల్లాకు గంజాయి, డ్రగ్స్ రవాణా సాగుతోంది. హైదరబాద్‌కు సైతం సంగారెడ్డి జిల్లా మీదుగనే తరచూ రవాణా జరుగుతుంది. వారంలో ఒకటి రెండు సార్లైనా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు రవాణా చేస్తుండగా పోలీసుల నిఘా పెట్టి పట్టుకుంటున్న పరిస్థితి ఉంది. ముఖ్యంగా జహీరాబాద్ మీదుగా కంకోల్ టోల్‌గేట్ దాటుతున్న సమయంలో మాటుగాసి పట్టుకుంటున్నారు. అయితే పోలీసుల కళ్లుకప్పి దాటిపోతున్న సరుకు మోతాదు తక్కువేమీ కాదు. సంగారెడ్డి, పటాన్‌చెరు, జహీరాబాద్, నారాయణ ఖేడ్, ఆందోల్ పట్టణాలు, పరిసర ప్రాంతాల్లో స్కూల్స్, కళాశాలలున్న ప్రాంతాల్లో కిల్లీకొట్లు, టీ కొట్లు, చిన్నపాటి కిరాణ షాపుల్లో డ్రగ్స్ విక్రయాలు గుట్టుగా సాగుతున్నాయి. సంగారెడ్డిలో కొన్ని స్కూల్స్, కళాశాలలున్న ప్రాంతాల్లో విద్యార్థులు, యువకులు గంజాయి, ఇతర డ్రగ్స్ సేవిస్తున్న పరిస్థితి ఉంది. కొన్ని కాలనీల శివారు ప్రాంతాల్లోని నిర్మాణుష్య స్థలాల్ని ఎంపిక చేసుకుని యువకులు గంజాయి, ఇతర డ్రగ్స్ సేవిస్తున్నారు. సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. ఇప్పటికే అక్కన్నపేట, చేర్యాల, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, మెదక్, తూప్రాన్, నర్సాపూర్ వంటి ప్రాంతాల్లోనూ పలుమార్లు గంజాయి, ఇతర డ్రగ్స్ పట్టుపడింది. ఇప్పటికీ అనేక చోట్ల మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలు, సేవించడం సాగుతునే ఉంది.



ఉక్కు పాదం మోపకపోతే మరింత ప్రమాదం

మాదక ద్రవ్యాల నివారణ కోసం ఉక్కు పాదం మోపకపోతే యువత భవిత మరింత ప్రమాదంలో పడే అవకాశముంది. ఇప్పటికే హైస్కూల్ స్థాయి విద్యార్థులు సైతం డ్రగ్స్‌కు బానిసలవుతున్నారు. ఐఐటీ, ఇంజనీరింగ్, మెడికల్ ఇతర ఉన్నత విద్యా సంస్థల్లోనూ డ్రగ్స్ ఆనవాళ్లు కనిపిస్తుండడం మరింత ఆందోళనకు గురి చేస్తుంది. మూడు జిల్లాల్లోనూ డ్రగ్స్ వాడకం పెరుగుతుందనేది సత్యం. అయితే నివారణ కోసం అధికార యంత్రాంగం మరింత సమన్వయంతో పనిచేయాలి. ఇప్పటికే కలెక్టర్, ఎస్పీల నేతృత్వంలో కమిటీ ఏర్పడింది. మూడు జిల్లాల్లోనూ కమిటీలు యాక్టీవ్‌గా పనిచేస్తున్నాయి. జిల్లా స్థాయిలో డ్రగ్స్ కంట్రోల్, ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ ఇతర శాఖలు సమీక్షించాయి. డ్రగ్స్ పాయింట్స్‌ను గుర్తించారు. ముఖ్యంగా స్కూల్స్, కళాశాలలున్న ప్రాంతాల్లోనే పాన్‌షాప్‌లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు పెట్టి విక్రయిస్తున్నారు. అందుకే ఇక నుంచి విద్యా సంస్థల వల్ల 100 మీటర్ల వ్యవధిలో కిల్లీ, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఉండడానికి వీల్లేదని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రయివేట్ విద్యా సంస్థల్లో నెల వారిగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్స్‌ల్లో డ్రగ్స్ నిర్మూలన గురించి చర్చించాలని నిర్ణయించారు. విద్యార్థులు ఎవరైనా డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారా లేదా అనేది ఉపాధ్యాయులు గమనించాలని సూచించారు. విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటు చేయాలి. డ్రగ్స్ ఆనవాళ్లు ఉన్నట్లైతే అధికారులకు తెలపాలి. విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడితే డీ-అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సిలింగ్ ఇప్పిస్తున్నారు. డ్రగ్స్ ఇన్స్పెక్టర్స్ తరచూ ఫార్మా కంపెనీల్లో తనిఖీలు నిర్వహించి డ్రగ్స్ దుర్వినియోగం, గంజాయి సాగు, అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలని సిద్ధం చేశారు.

శాఖల మధ్య సమన్వయం కీలకం

డ్రగ్స్ నిర్మూలనలో ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కీలక ప్రభావం చూపనుంది. పోలీస్ శాఖతో పాటు డ్రగ్స్ కంట్రోల్, ఎక్సైజ్, రెవెన్యూ, ప్యాక్టరీస్, వైద్య, ఆరోగ్య శాఖలు సమన్వయంతో సమాచారాన్ని పరస్పరం షేర్ చేసుకోవాలి. అవగహానా కార్యక్రమాలు పెంచాలి. విస్తృత స్థాయిలో దాడులు, తనిఖీలు నిర్వహించాలి. జిల్లాలో నార్కొటిక్ అనాల్సిస్ బ్రాంచ్ ఏర్పడినందున త్వరిత గతిన డ్రగ్స్ అనాల్సిస్‌కు వీలుంది. 24 గంటల పాటు నిఘా కొనసాగితే డ్రగ్స్ నిర్మూలనలో మంచి ఫలితాలు సాధించేందుకు వీలుందని పలు సామాజిక సంఘాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తుంది. పోలీసులతో సమన్వయం పెంచుకుని యువత, విద్యార్థులకు అవగహానా కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమైనట్లు డీవైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ తెలిపారు. ఇతర సామాజిక సంఘాలు సైతం ముందుకు రావాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ చెన్నూరు రూపేష్ కోరారు.

వ్యర్థాల నిర్వహణపై అంతర్జాతీయ సదస్సు

నవతెలంగాణ-పటాన్‌చెరు

'వ్యర్థాల నిర్వహణ-వృత్తాకార ఆర్థిక వ్యవస్థ, ఐపీఎల్ అంతర్జాతీయ ఫోరమ్ 2024 పై 14వ అంతర్జాతీయ సదస్సును గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ నిర్వహించనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నిపుణులతో చర్చలు, విజ్ఞాన భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి ఈ యేడాది నవంబర్ 28 నుంచి డిసెంబర్ 1న తేదీ వరకు ఈ సద స్సును హై బ్రీడ్ విధానంలో నిర్వహించనున్నట్టు నిర్వాహకులు గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ సమావేశంలో వ్యర్థాల నిర్వహణ, వృత్తాకార ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అనేక ఇతివృత్తాలు, వ్యర్థాలు, విధానాలు, నిబంధనలు, ఇంజనీరింగ్, సాంకేతికత, సామాజిక, వ్యాపారం, పరిశ్రమలు, వ్యవస్థాపకత వంటివి ఉంటాయని తెలిపారు. సదస్సులో భాగంగా కీలకోపన్యాసాలు, ప్లీనరీ చర్చలు, ప్రత్యేక సాంకేతిక కార్యక్రమాలు, ప్యానెల్ చర్చలు వంటివెన్నో ఉంటాయన్నారు. విద్యారంగ ప్రతినిధులు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలలో పనిచేసేవారు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఉద్యోగులు, నియంత్రణ సంస్థల ప్రతినిధులు, ఆరోగ్య పరిరక్షణ సంస్థలు, ఇతర ఆసక్తిగల వారు సెప్టెంబర్ 15లోపు jponswm.ce@gmail.com/jconswmce@gitam.edu ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. నిర్దిష్ట ప్రవేశ రుసుం చెల్లించి వ్యక్తిగతంగా లేదా ఆన్‌లైన్‌లో సదస్సుకు హాజరు కావచ్చని, అలాగే కాన్ఫరెన్స్ ఈ-ప్రొసీడింగ్ ను కూడా ప్రచురిస్తామన్నారు. ఈ సదస్సుతో పాటు, స్కూల్ కాంగ్రెస్, హ్యాకథాన్, ఇండస్ట్రీ ఎక్స్పో, ప్రీ-కాన్ఫరెన్స్ డాక్టోరల్ వర్క్ షాప్‌ను నవంబర్ 27న నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరా ల కోసం సదస్సు చెర్మన్ ప్రొఫె సర్ సాధన కె.ఘోష్ 98300 44464, నిర్వా హకుడు డాక్టర్ వైనేల్.పీ. థోరస్ 8886785076లను సంప్రదించాలని సూచించారు.

ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-రామచంద్రాపురం

పటాన్‌చెరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి బీఏ, బీకాం మరియు బీఎస్సీ మొదటి సంవత్సరం డిగ్రీ ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ మరియు కోఆర్డినేటర్ యోగిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పాస్ మరియు సమాన అర్హత కలిగిన అభ్యర్థులు అంబేద్కర్ యూనివర్సిటీ ఆన్లైన్ సర్వీస్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఆగస్టు 18 వరకు ప్రవేశ గడువు ఉన్నదని, దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 7382929636 ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-జహీరాబాద్



వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదని.. కాబట్టి ముందు జాగ్రత్త చర్యలుగా గ్రామ కార్యదర్శులు ప్రత్యేక కార్యక్రవాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని ఏడీఏ, మండల ప్రత్యేకాధికారి బిక్షపతి అన్నారు. ఎంపీడీవో సమావేశ మంది రంలో సీజనల్ వ్యాధులపై పంచాయతీ కార్యదర్శులు, ఏఎస్ఎం, ఆశ వర్కర్స్‌తో గురువారం అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న మంచినీటి కులాయిలన్నింటినీ శుభ్రపరచా లన్నారు. చెత్తకప్పలను తొలగించాలని.. మురుగునీటి కాలువలను పరిశుభ్రం చేయాలని ఆదేశిం చారు. ఈ సమావేశంలో ఎంపీఓ ల్ చల్మా, మొగుడంపల్లి పీహెచ్ఈఎల్ వైద్యులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రోడ్లతో తప్పని తిప్పలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

హుసెల్లి-గుంజేటి, చాల్కి-చీకుర్తి, రేజింతల్ సిద్ధి వినాయక ఆలయం, మెటల్‌కుంట-అల్లాదుర్గం రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే రోడ్లు అయినప్పటికీ.. అధికారుల పర్యవేక్షణా లోపంతో ప్రమాదాలకు ఆవాసంగా నిలుస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. భారీ ఇసుక లారీలు వెళ్లడంతో బీటీ రోడ్లు గుంతలు పడి అధ్వానంగా మారాయి. దాంతో చిన్న వర్షం పడినా.. రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో.. ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. ఇంత జరుగుతున్నా.. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యహరిస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి.. రోడ్లు బాగు చేయాలని కోరుతున్నారు.

క్రాంతి యూత్ ఆధ్వర్యంలో మహంకాళి ఊరేగింపు

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట శ్రీ వేణుగోపాలస్వామి మందిరం వద్ద క్రాంతి యూత్ ఆధ్వర్యంలో గురువారం మహంకాళి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మందిరం ఆవరణలో మహంకాళి అమ్మవారికి కాలనీ పెద్దలు, క్రాంతి యూత్ సభ్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. పూజ అనంతరం డోలు వాయిద్యాలు, పోతురాజులను నృత్యాలు, డిజె సౌండ్ పాటలతో నృత్యాలు చేస్తూ ముందుకు కదిలారు. క్లాక్ టవర్, గౌనీ చౌరస్తా మీదుగా పోచమ్మ దేవాలయం వరకు మహంకాళి ఊరేగింపు ఘనంగా చేశారు. అనంతరం దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

రైతుబీమా దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి, వ్యవసాయ అధికారి ప్రవీణ వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుబీమా దరఖాస్తులను గురువారం స్వీకరించారు. రుణమాఫీపై రైతులకున్న అనుమానాలను నివృత్తి చేశారు. కాగా రైతుబీమా దరఖాస్తులు, రుణమాఫీ లబ్ధిదారులతో వ్యవసాయ శాఖ కార్యాలయం సందడిగా మారింది.

గుర్రపు మచ్చేందర్‌కు సన్మానించిన రాజేష్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ పట్టణంలోని షట్కర్ థియేటర్ వద్ద స్ట్రీట్ చిల్డ్రన్ ఫౌండేషన్ చైర్మెన్ రాజేష్ బృందం యువ నాయకులు గుర్రపు మచ్చేందర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. నారాయణఖేడ్ నియోజకవర్గంలో సేవా దృక్పథంతో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రవీందర్ నాయక్, రాష్ట్ర ఆత్మ కమిటీ చైర్మెన్ కమలాపురం మారుతి, మాజీ సర్పంచ్ అరుణ్ రాజ్, శ్రీనివాస్, శ్రీమన్, రాజు, హర్షవర్ధన్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బోరంచలో బోనాల వేడుకలు..



నవతెలంగాణ-మనూర్

మండలంలోని బోరంచ గ్రామంలో గురువారం బోనాల వేడుకలు ఘనంగా జరిపారు. ప్రతీయేడు లాగానే ఈసారి కూడా ఆషాడ మాసంలో నల్లపోచమ్మ తల్లికి బోనాలు తీసినట్టు గ్రామస్తులు చెప్పారు. ఉదయమే అమ్మవారికి పూజలు చేసి బోనాలు ఎత్తుకొని గ్రామ వీధులు గుండా ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించారు.

నవతెలంగాణ ప్రతీ అక్షరం.. ప్రజల పక్షం

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రతీ అక్షరం.. ప్రజల పక్షంగా నవతెలంగాణ దినపత్రిక ముందుకు సాగుతున్నదని మెదక్ రీజియన్ మేనేజర్ రేవంత్‌కుమార్ అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా మెదక్ రిజియన్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించి.. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవతెలంగాణ తొమ్మిది వార్షికోత్సవాలను జరుపుకొని పదో సంవత్సరంలోకి అడుగుబెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజా గొంతును వినిపిస్తుస్తూ.. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా సాగుతున్నదన్నారు. కార్మిక, కర్షక పోరాటాలను బలపరుస్తున్నదన్నారు. పోటీ ప్రపంచంలో లాభా పేక్ష లేకుండా.. నిర్బంధం పెట్టిన, కరోనా కష్టం కాలం ఎదురైనా.. సిబ్బంది, విలేకరులు, ప్రకటన కర్తలు, శ్రేయోభిలాషులు, పాఠకుల సహకారం తో నవవసంతాలు పూర్తి చేసుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పత్రికా సిబ్బంది బాలరాజు, రజిత, ప్రవీణ్, నివాస్, దస్తగిరి, అంజమ్మ, మమత పాల్గొన్నారు.

సోలక్‌పల్లిలో ఢిల్లీ డాక్టర్ల బృందం పర్యటన

ఫైలేరియా పై అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని సోలక్పల్లిలో ఢిల్లీ డాక్టర్లు జస్టిన్ బృందం, జోనల్ డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్, జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల్ తారక్ ఆధ్వర్యంలో ఎండిఏ ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఫైలేరియా, నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నేపథ్యంలో ప్రతీ ఇంటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జోనల్ డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్, డాక్టర్ కోమల్‌తారక్ బృందం మాట్లాడుతూ.. ఫైల్ ఏరియా నిర్మూలనకు సమస్య కృషి అవసరమన్నారు. డాక్టర్ ప్రవీణ్ డీఎంఓ జిన్నారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాల్రాజ్ మాట్లాడుతూ.. ఫైల్ ఏరియా నిర్మూలన కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 10, 11, 12 తేదీలవారీగా విస్తృతస్థాయి అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు చెప్పారు. రెండేండ్ల పైబడి నుంచి 90 ఏండ్ల వయసు గలవారు ఫైల్‌ఏరియా నిర్మూలనకు సంబంధించిన మాత్రలు వేసుకోవచ్చు అని సూచించారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు వేసుకోవద్దన్నారు. తరచూ వచ్చే కొద్దిపాటి జ్వరం, ఆయాసం, శోషనాలు పాడైపోవడం, లింపు ప్రసరణ ఆగిపోయి కాళ్లు చేతులు వాపు రావడం, వాటి చర్మంపై పుండ్లు, నీరు కారడం, దురద పెట్టడం, వరిబీజం మర్మ వ్యాలు పాడవడం లాంటివి ఫైలేరియాకు లక్షణాలు అన్నా రు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ బాలరాజ్ ఆశా వర్కర్లు, జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం, సిబ్బంది అనురాధ, ఆశా వర్కర్లు నాజియా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలకు రూ.5లక్షల సాయం ఇవ్వాలి

• బస్తీబాటలో సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-జహీరాబాద్



స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకోవడం కోసం రూ.5లక్షల సాయాన్ని ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) డివిజన్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. బస్తీబాటలో భాగంగా నాలుగోరోజైన గురువారం వెంకటరమణ కాలనీ, రెడ్ హిల్స్ కాలనీల్లో సీపీఐ(ఎం) బృందం పర్యటించింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం.. స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల సాయాన్ని వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. అలాగే జహీరాబాద్ పట్టణంలో మురికి కాలువల్లో దోమలు విపరీతంగా పెరిగి.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే మురికికాలువల్లో దోమల మందు పిచాకారీ చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించని యెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సలీముద్దీన్, రాజిరెడ్డి, బాలరాజ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

• ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంత్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆమదాల రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంత్, విద్యార్థులు బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పడుకొని నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, పెరిగిన ధరలకు అనుకూలంగా డైట్ మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని, విద్యార్థులకు పుస్తకాలు బ్యాగ్‌లు అందించాలని, శిథిలవస్థకు ఉన్నటువంటి హాస్టల్ నూతన భవనాలు ఏర్పాటు చేయాలని, 2016 డీలిమిటేషన్‌లో నూతనంగా ఏర్పడిన కొత్త మండలాల్లో జూనియర్ కళాశాలలు హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, పరిష్కరించనట్లయితే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, అనంతరం పోలీసులు ఎస్ఎఫ్ఐ నాయకులపై దురుసుగా మాట్లాడుతూ అరెస్టు చేశారనీ వారు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కొండా సంజీవ్ కుమార్, జిల్లా సహాయకార్యదర్శి గుండె అరుణ్, జిల్లా నాయకులు చెప్యాల సంతోష్, తాడూరి భరత్ కుమార్ బత్తుల అభి, చుంచు రజినీకాంత్, నాగపూర్ కిరణ్ గొర్రె మధు సామి తదితరులు పాల్గొన్నారు

ఎవరెస్ట్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

• ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పీసీబీ కార్యాలయం ఎదుట ధర్నా
• కార్యాలయంలోని ఈ.ఈ ఖాళీ కుర్చీకి వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి



కెమికల్ వ్యర్థ జలాలను కాలువల ద్వారా బయటికి వెదజల్లి.. పంటలను నాశనం చేస్తూ ప్రజల ప్రాణాలకు హాని కలగజేస్తున్న ఎవరెస్ట్ ఆర్గానిక్స్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని పీసీబీ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం పీసీబీ ఈ.ఈ ఖాళీ కుర్చీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధా న కార్యదర్శి ఎం.నర్సిములు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్, వృత్తి సంఘాల జిల్లా నాయకులు ఎస్.రమేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ.. సదాశివపేట మండలం ఆరూర్ గ్రామ పరిధిలో గల ఎవరెస్ట్ ఆర్గానిక్స్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ వెదజల్లే కాలుష్య జలాలతో పెద్దగోపులారం, ఆరుర్, కోనాపూర్, నాగులపల్లి, ఆత్మకూర్ కాలువల గుండా మంజీరాలో కాలుష్య జలాలు కలుస్తున్నాయన్నారు. వాటి వల్ల ప్రజల, జంతువుల, చేపల మనుగడ ప్రమాదకరంగా మారుతన్నదన్నారు. పెద్దగోపులారం గ్రామానికి సంబంధించి న లక్ష్మీనారాయణ చెరువు ఎవరెస్టు కంపెనీ కింది భాగాన ఉందని.. చెరువు కట్ట ధ్వంసం కావడంతో వర్షాలు పడినప్పుడు సదరు కంపెనీ యాజమాన్యం యథేచ్ఛగా రసాయన వ్యర్థాలను వర్షపు నీటిలో వదులుతున్నదన్నారు. దాంతో ఆ చెరువు నుంచి కింది గ్రామాలకు కలుషిత నీరు ప్రవహించి.. ప్రమాదకరంగా మారుతున్నదన్నారు. అధికారులు, మంత్రులు తమ వెనకాల ఉన్నారని.. ఎవరూ ఏం చేయలేరని పరిశ్రమ జనరల్ మేనేజర్ మాట్లాడుతున్నాడన్నారు. ఇప్పటికైనా పరిశ్రమ యాజమాన్యంపై ప్రభుత్వం, పీసీబీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా పీసీబీ ఈ.ఈ ఫోన్‌లో మాట్లాడుతూ.. రెండ్రోజుల్లో ప్రజాసంఘాలను కలుపుకుని పర్యటన నిర్వహించి పరిశ్రమపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. పరిశ్రమ కింద ఉన్న రైతాంగాన్ని, ప్రజల్ని కాలుష్యం బారినుంచి కాపాడాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ప్రజాసంఘాల నాయకుల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులుఏసోబు,కుమార్,రాజు దశరథ్‌తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుతో ఎమ్మార్పీఎస్ నాయకుల సంబురాలు

నవతెలంగాణ-సంగారెడ్డి



సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్, డా.బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని 'సమతా స్థల్' వద్ద మహనీయుల విగ్రహాలకు విజయోత్సవమాలను అలంకరించి, తదనంతరం టపాకాయలను పేల్చి, స్వీట్లు పంచుకుని స్థానిక ఐ.బి. వరకు ర్యాలీని నిర్వహించారు. తదనంతరం వర్గీకరణ తీర్పును వెలువరించిన ఏడుగురితో కూడిన జస్టిస్ చంద్రచూడ్ ధర్మాసనానికి యావత్తూ మాదిగ, మాదిగ ఉపకులాల తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు రాజీవ్ మీదిదొడ్డి, మహిళ నాయకురాలు గీత మాదిగ, బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం గౌరవ అధ్యక్షులు డప్పోల్ల రమేష్, అధ్యక్షులు బంగారు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-సంగారెడ్డి



గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి, ఉన్నత స్థాయి అధికారులతో కలిసి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆగస్టు 5 నుంచి 9 వరకు గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం క్రింద గ్రామాలు, పట్టణాలలో చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు, షెడ్యూల్ ను సీఎస్ వివరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొని మాట్లాడారు. అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, తెలియజేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జడ్పీసీఓ జానకి రామ్ రెడ్డి, పీడీ డీఆర్డీఓ జ్యోతి, జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీధర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, అదనపు పీడీ డీఆర్డీఓ జంగారెడ్డి, కమిషనర్లు, పంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

మార్క్సనగర్‌లో పర్యటించిన కమిషనర్

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ సురేష్ పవార్ గురువారం మార్క్స నగర్, ఐబీ ప్రాంతాలలో పర్యటించి పారిశుద్ధ్యం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తడి చెత్త, పొడి చెత్తను మోరిల్లో, వీధి చివర్లో వేయకుండా బస్తీలకు కేటాయించిన చెత్త బండిలో చెత్త వెయ్యాలని కోరారు. ఆయనతోపాటు శానిటరీ ఇన్స్పెక్టర్ విజయ్ బాబు, సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పుపై సంబురాలు



నవతెలంగాణ-జహీరాబాద్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగ తించి, తెలంగాణలో వెంటనే అమలు చేస్తామని ప్రకటించేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఈ తీర్పు అనంతరం.. శాసనసభలోని సీఎం కార్యాలయంలో స్వీట్లు తినిపించుకుని సంబురాలు జరిపారు. వెంటనే వర్గీకరణ అమలు చేస్తామని సీఎం ప్రకటించడం పట్ల మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా సీఎంను కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సీఎంను కలిసినవారిలో సీనియర్ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మందుల సామేల్, కడియం శ్రీహరి, తోట లక్ష్మీకాంతరావు, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, కాలే యాదయ్య, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మొరంతో గుంతల పూడ్చివేత



నవతెలంగాణ-వట్‌పల్లి

మండల కేంద్రం పరిధిలోని ప్రధాన రహదారి అల్లాదుర్గం నుంచి రాయిపల్లి, బీదర్ జహీరాబాద్‌కు వెళ్లే రోడ్డుపై ఏర్పడిన గుంతలను ఆర్అండ్‌బి అధికారులు కంకర, మొరం పోసి పూడ్చారు. గతనెల 22న నవతెలంగాణ దినపత్రికలో 'చిరుజల్లులకే గుంతల రోడ్లు జలమయం' అనే శీర్షికన వెలు వడిన కథనానికి అధికారులు స్పందించారు. గుంతలమయంగా ఉన్న రోడ్డుపై మొరం పోసి మరమ్మతులు చేపట్టారు. అలాగే అల్లాదుర్గం నుంచి రాయికోడ్ మండల్ మహాబుత్పూర్ వరకు ఏర్పడిన గుంతలను పూడ్చివేయాలని వాహనదారులు కోరుతున్నారు. కాగా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా కృషి చేసిన నవతెలంగాణకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ స్పందన

బోధన్-బీదర్ రైల్వే లైన్ మంజూరు చేయాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

బోధన్-బీదర్ రైల్వే లైన్ కు మోక్షం కల్పించాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ పార్లమెంట్లో తన గొంతును వినిపించారు. పదేండ్ల క్రితం తాను ఎంపీగా ఉన్నప్పుడు రైల్వేలైన్ సర్వేకు చర్యలు తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు బోధన్ బీదర్ రైల్వే లైన్ మర్చిపోయారన్నారు. ఈ రైల్వేలైన్ ప్రారంభించడం ద్వారా యువతకు ఉపాధి వస్తుందని అతి తక్కువ ధరతో ప్రయాణం చేయొచ్చన్నారు. రైల్వే లైన్లు పడడం ద్వారా కొత్త ఇండస్ట్రీలు పరిశ్రమలు వస్తాయన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే వెంటనే బోధన్ బీదర్ రైల్వే లైన్‌ను మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం



నవతెలంగాణ-జహీరాబాద్

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం వెలువరించిన తీర్పు చారిత్రాత్మకమని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. ఈ తీర్పును స్వాగతిస్తున్నామని.. గొప్ప తీర్పు ఇచ్చిన న్యాయ మూర్తులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. 50ఏళ్ల సుదీర్ఘ సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. ఎస్సీ త్యాగాలకు గౌరవం దక్కిందని.. దశాబ్దాల కల నెరవేరిందన్నారు. ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తెలంగాణ ఉద్యమం నుంచే బీఆర్ఎస్ పోరాటం చేస్తున్నదని.. ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ ఆనాడే డిమాండ్ చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశంలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి పంపించారన్నారు. అదే తీర్మానం కాపీనీ, దళిత నాయకులను ఢిల్లీకి వెంట తీసుకువెళ్లి ప్రధాని మోదీని కలిసి వివరించారన్నారు. నేడు సుప్రీంకోర్టు తీర్పు వచ్చింది కాబట్టి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత, వచ్చే ప్రభుత్వ నోటిఫికేషన్లలో, విద్య, ఉద్యోగ అవకాశాల్లో యువతకు అవకాశం కల్పించాలని కోరారు.

బుదేరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీనివాస్



నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని బుదేరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ప్రిన్సిపాల్‌గా పని చేసిన హిమబిందు బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో న్యాల్‌కల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేసిన శ్రీనివాస్ ఇక్కడికి బదిలీపై వచ్చారు.



మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అర్చన..

బుదేరా మహిళా డిగ్రీ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా డా.అర్చన బాధ్యతలు స్వీకరించారు. ఎల్బీనగర్‌లోని డిగ్రీ కళాశాలలో పని చేసిన ఆమె పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు.కాగా అధ్యాపక బృందంఆమెను సన్మానించిశుభాకాంక్షలు తెలిపారు.

విధి నిర్వహణలో బదిలీలు సహజమే



నవతెలంగాణ-వట్‌పల్లి

ఉద్యోగస్తులకు విధి నిర్వహణలో బదిలీలు సహజమేనని ఎంపీడీవో శశి ప్రభ అన్నారు. మండలాభివృద్ధి కార్యాలయం నుంచి ఎంపీఓతోపాటు ఆరుగురు కార్యదర్శులు బదిలీ కావడంతో.. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎంపీడీవో అధ్యక్షతన గురువారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీఓ యూసుఫ్, కార్యదర్శులు మాట్లాడుతూ.. గత నాలుగేండ్లుగా విధి నిర్వహణలో ఎటువంటి ఇబ్బం దులు లేకుండా సేవలు చేశామన్నారు. ఇందుకు పైఅధికారులతో పాటు గ్రామస్తులు, అలాగే పాత్రికేయ సిబ్బంది కూడా సహకరించారన్నారు. కాగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసిన మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బందికి, సహ ఉద్యోగస్తులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారిని శాలువులతో సత్కరించారు. అలాగే ఆయా మండలాల నుంచి కొత్తగా వచ్చిన కార్యదర్శులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ షంబిరెడ్డి, ఎంపీఓ యూసుఫ్, ఇన్చార్జి ఎంపీఓ, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి



నవతెలంగాణ-కంది

ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ సూచించారు. జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాలతో గురువారం మండల కేంద్రంలో గురువారం ముమ్మరంగా శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. వాటర్ ట్యాంక్ క్లీనింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లుట, ఆయిల్ బాయిల్ తయారు చేయుట, గ్రామంలో గుంతలు ఉన్న దగ్గర మట్టితో పూడ్చి వేయట మొదలైన కార్యక్రమలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, పీహెచ్‌సీ డాక్టర్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పూర్తి అయ్యేది ఎప్పుడు?



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మిషన్ భగీరథ పూర్తి అయ్యేది ఎప్పుడు?.. రోడ్లు తవ్వేసి చోద్యం చూస్తు ఒడడంతో ప్రజలు తీవ్ర పడుతున్నారని రెండో వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోడ్లన్నీ ధ్వంసం చేసి ప్రజలు నరకయాతన అనుభవిస్తుంటే పాలకవర్గం తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని మండపడ్డారు. ఇంటింటికి మంచి నీళ్లు ఇవ్వాల్సిన పాలకవర్గం అవేమీ పట్టించుకోకుండా ఏండ్ల తరబడి మిషన్ భగీరథ పేరుతో సాగదీస్తూ వస్తోందని.. దీంతో రోడ్లు అన్ని ధ్వంసమై స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకవర్గం వెంటనే స్పందించి మిషన్ భగీరథ్ పూర్తి చేసి రోడ్లు నిర్మించాలని కోరారు. లేనిపక్షంలో నిరాహారదీక్ష చేస్తానని హెచ్చరించారు.

ఉపాధ్యాయులతో సీఎం సమావేశాన్ని దిగ్విజయం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు(శుక్రవారం) ఏర్పాటు చేసిన సమావేశాన్ని దిగ్విజయం చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబెర్ అలీ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఎస్టీయు భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఎస్టీయూ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబెర్ అలీ, శ్రీనివాస రాథోడ్ మాట్లాడుతూ.. వినూత్నమైన ఆలోచన చేసి.. ఉపాధ్యాయులతో ముఖాముఖినేర్పాటు చేసిన ప్రభుత్వానికి ప్రత్యేకించి సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా నుంచి పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు మొత్తానికి మొత్తం కార్యక్రమానికి హాజరై సమావేశాన్ని దిగ్విజయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణకుమార్, ప్రభాకర్ రెడ్డి, హఫీస్ సాబ్,జీవన్ రాథోడ్, సుందర్రావు, విజయకుమార్, శ్రీనివాసులు, కయ్యుం, ఎస్‌కెషా అలీ, అంజద్ అలీ పాల్గొన్నారు.

20 కి.మీ పరిధిలో ఉచిత టోల్ పాస్‌లు ఇవ్వాలి

నవతెలంగాణ-గుమ్మడిదల

టోల్‌గేట్‌కు 20 కిలోమీటర్ల పరిధిలో ఉన్న గ్రామాల వాహనదారులకు టోల్‌గేట్ ఉచిత పాసులు ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు పలుగు గోవర్ధన్‌రెడ్డి, వివిధ మండలాల నాయకులతో కలిసి మేనేజర్ రాజేందర్ రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగాగోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ.. గుమ్మడిదల టోల్గేట్ సమీపంలో 20 కిలోమీటర్ల పరిధిలోని జిన్నారం, శివంపేట, నర్సాపూర్, తదితర మండలాల పరిధిలో గల గ్రామాల వాహనదా రులకు ఉచితపాసులు ఇవ్వాలని కోరారు. లేని పక్షాన సంబంధిత శాఖ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి టోల్గేట్ యాజ మా న్యులకు దిశ నిర్దేశం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు విప్రతాప్‌రెడ్డి, ఆనంద్ రెడ్డి స్టేట్ కౌన్సిల్ సభ్యుడు గిద్దె రాజు, మాజీ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, జిల్లా ఓబీసీ కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్, కార్యదర్శి రాంరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి అనంతరావు కుల్కర్ణి పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో కలెక్టర్ సుడిగాలి పర్యటన



నవతెలంగాణ-న్యాల్‌కల్

పరిశ్రమల ఏర్పాటుకు స్థల సేకరణ కోసం సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని పలు గ్రామాల్లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం సుడిగాలి పర్యటన చేశారు. డప్పూర్ గ్రామ శివారులో ఉన్న రెండు వేల మూడు ఎకరాల ప్రభుత్వ భూములను సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఆ భూమిలో అసైన్, పట్టా భూమి ఎన్ని ఎకరాల్లో ఉన్నదో ఆరా తీశారు. అలాగే డప్పూర్, వడ్డీ, మల్గి గ్రామ శివారులో ఉన్న భూముల్లో పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వ పట్టా భూములను సేకరణ చేసేందుకు అనువైన స్థలం ఉందా అని పరిశీలించారు. కాగా కలెక్టర్‌కు స్థానికులు బొకేతో ఘనంగా స్వాగతం పలికారు. కాగా ఈ ప్రాంత ంలోని మల్గి నవనాథ సిద్దేశ్వర, మల్లన్న ఆలయం ఉన్నా యని మాజీ సర్పంచ్‌లు మారుతి యాదవ్, రవికుమార్‌లు కలెక్టర్ దృష్టికి తీసుకోవచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజు, న్యాల్‌కల్ ఉపతహసీల్దార్ రాజిరెడ్డి, జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు, ఆయా శాఖల అధికా రులు బిక్షపతి, ఐఎనెస్, రెవెన్యూ గిర్ధవర్ శ్యామ్‌రావు, సర్వేయర్ లాలసింగ్, సురేష్, గ్రామ నాయకులు మారుతి యాదవ్, రవికుమార్, కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లింగంపల్లి గురుకుల పాఠశాల సందర్శన..



నవతెలంగాణ-మునిపల్లి

మునిపల్లి మండల లింగంపల్లి రెసిడెన్షియల్ హాస్టల్ పాఠశాల కళాశాలను కలెక్టర్ క్రాంతి వల్లూరి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ధర్నా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా సమస్యలు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకోరావాలని చూచించారు. చదువుతున్న విద్యార్థులకు సంబంధించి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక విద్యను అధ్యాపకులు బోధిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ పాఠాలు తవకు బోధిస్తున్నారని, విద్యార్థులు పలు సమ స్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. విద్యార్థులు పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాం క్షించారు. కళాశాల ఆవరణలో పరిశీలించగా పరిశుభ్రత లేదని పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో వసంత రాణి, తసిల్దార్ ఆశాజ్యోతి, ప్రిన్సిపాల్ సురభి చైతన్య ఉన్నారు.



ఈజీఎస్ పనులను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

నవతెలంగాణ-జోగిపేట

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో భాగంగా మండల పరిధిలోని మన్సాన్‌పల్లి, రోళ్లపహాడ్, చింతకుంట, డాకూర్ గ్రామాల్లో ఫీల్డ్ ఛానల్ ఫీడర్ ఛానల్, రోడ్ల నిర్మాణం, నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లెప్రకృతి వనాలను ట్రైనీ కలెక్టర్ మనోజ్ గురువారం పరిశీలించారు. మండల స్థాయి అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ గీత, ఎంపీడీవో రాజేష్ కుమార్, ఎంపీఓ అశోక్, ఏపీవో అర్చన, టీఏలు, సీఓలు, ఈసీ, పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ జహీరాబాద్ బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ మాజీ చైర్మెన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. సీనియర్ మహిళా శాసనసభ్యులపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల, పద్మజ, పార్టీ జహీరాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత

- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్
- 66 మంది బాల కార్మికులకు విముక్తి
- బాలలను కార్మికులుగా పెట్టుకున్న 23 మంది పై కేసులు నమోదు
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

ముసి ముసి నవ్వుల చిరుప్రాయం బాల్యం అని.. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యతగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సూచించారు. ఆపరేషన్ ముస్కాన్‌ను విజయవంతం చేసిన వివిధ శాఖలకు చెందిన అధికారులను, సిబ్బందిని గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ పేరుతో ప్రతీయేడు రెండు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమాల ద్వారా బాల కార్మికులకు విముక్తి కల్పించి, స్కూల్‌లకు పంపిస్తూ మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. గత నెల రోజులుగా అనగా జూలై 1 నుంచి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్-Xలో భాగంగా పోలీసు శాఖ, చైల్డ్ లేబర్, సీడబ్ల్యూసీ, డీసీపీయూ విద్యా శాఖ, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ మొదలైన శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి, ఆపరేషన్ ముస్కాన్-Xను విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఆపరేషన్ ముస్కాన్-X టీంను అభినందించారు. ఆపరేషన్ ముస్కాన్-Xలో భాగంగా ఈ సంవత్సరం మొత్తం 66 మంది బాల కార్మికులను రక్షించినట్టు చెప్పారు. వారిలో 63-మంది బాలురు, 03-మంది బాలికలు ఉన్నారన్నారు. బాలలను కార్మికులుగా పనిలో పెట్టుకున్న యజమానులపై 23 కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. 18 ఏండ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలను పనిలో పెట్టుకున్నా, వెట్టిచాకిరికి గురి చేసినా, బలవంతంగా బిక్షాటన చేయించినా, పశువుల కాపరులుగా, కిరాణం దుకాణాలు, మెకానిక్ షాపులు, హెూటళ్లు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫామ్‌లు ఇతర ప్రదేశాలలోనూ పని చేయించడం, చట్టరీత్యా నేరం అన్నారు. ఎవరైనా పై చర్యలకు పాల్పడితే చట్టరీత్య క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బాల కార్మికులు ఎవరైన కనిపిస్తే చైల్డ్ లైన్ నెంబర్ 1098 లేదా డైల్ 100కు గానీ సమాచారం అందిం చాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

సమస్యలపై పోరాడితే అరెస్టులా?

- ఎన్ని నిర్బంధాలు పెట్టిన పోరాటం ఆగదు
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు



నవతెలంగాణ-జోగిపేట

సమస్యలపై పోరాడితే అరెస్టులా? ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు పెట్టినా పోరాటాలు మాత్రం ఆగవు అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు అన్నారు. జోగిపేటలోని సీఐటీయూ కార్యాలయంలో యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా, వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యం చేస్తే ఎన్నో పోరాటాలు జరిగాయన్నారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు వచ్చి తమ ప్రభుత్వం వస్తే వేతనాలు పెంచుతామని.. సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారని.. వాటిని మర్చిపోయారా అని ప్రశ్నించారు. గత 8 నెలల నుంచి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అధికారులకు, ఎమ్మెల్యేలకు, ప్రభుత్వానికి విన్నవించిననా పరిష్కారం కాలేదన్నారు. దాంతో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కార్మికులు హైదరాబాద్ కమిషనర్ కార్యాలయాల వద్ద ధర్నాలకు వెళ్తుంటే.. అర్ధరాత్రి, ఉదయం పూట పోలీసులు వచ్చి అరెస్టు చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి నేనున్నా అని సీఎం చెబుతున్నా.. నేడు అరెస్టులు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఎన్ని నిర్బంధాలు పెట్టిన పోరాటాలు ఆగవని హెచ్చరించారు. అరెస్టులు, నిర్బంధాలు ఆపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని.. అంగన్వాడీ, ఆశా, జీపీ మున్సిపల్, ఐకేపీ, వీవోఏ ఇతర రంగాల కార్మికుల వేతనాలు పెంచాలని, అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే కార్మిక వర్గం ఈ ప్రభుత్వానికి చూపాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్, నాయకులు సురేష్, ప్రభాకర్, రాములు, కృష్ణ, మల్లేశం, శేఖమ్మ ఇందిరా, సత్యమ్మ, లక్ష్మి, గంగ, శ్రీనివాస్, మంగ, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి



నవతెలంగాణ-హత్నూర

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన హత్నూర పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం బాదె మారుతి రావు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహంతో పాటు జ్ఞాపికలను అందజేశారు. మహిళా సంఘాల సభ్యులకు శాలువాలు కప్పి సత్కరించారు. సుమారు లక్ష రూపాయల విలువ గల ఎల్ఈడీ విద్యుత్ దీపాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. సేవా చేయాలనే సంకల్పంతో నిస్వార్థంగా ఆలోచించి గ్రామాభివృద్ధికి తన వంతుగా మారుతి రావు చేస్తున్న సేవ గొప్పదన్నారు. గ్రామస్తులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తనను సంప్రదిస్తే ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు రెడ్డిపల్లి అంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలా ధ్యక్షుడు కర్రె కృష్ణ, మాజీ సర్పంచులు వీరాస్వామి గౌడ్,కొన్యాల వెంకటేశం ప్రవేట్ కళాశాల యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దుర్గేశ్వర్ రెడ్డి, నరేందర్, తలారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-రాయికోడ్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో ఎంఎం షరీఫ్ అన్నారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లోని ఎంపీడీవో సమావేశాల మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లోని నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. ఆశా వర్కర్లు అంగన్వాడీ, టీచర్లు, గడపగడపను సందర్శించి స్టోరేజ్ వాటర్‌ను నిల్వకుండా అవగాహన కల్పించాలన్నారు. నీటిని వేడిచేసి చల్లా ర్చిన తర్వాతే తాగాలని సూచిం చారు. చికెన్ సెంటర్‌లు, హెూటళ్లు, చిరు తిండి దుకాణాల్లో పారిశుధ్య విష యంలో లోపాలు ఏర్పడకుండా నోటీ సులు జారీ చేయాలన్నారు. వాటర్ ట్యాంకులలో మురికి కాలువలో వద్ద బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని కార్యదర్శులకు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ సిబ్బంది, పంచాయతీ రాజ్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

గొప్ప పోరాట యోధుడు కాసం కృష్ణమూర్తి



నవతెలంగాణ-సంగారెడ్డి

అలుపెరుగని పోరాటయోధుడు కాసం కృష్ణమూర్తి 18వ వర్ధంతి సభను స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.రామ చందర్, ఎం.నర్సిములు మాట్లాడుతూ.. భూ స్వాములు, దేశ్‌ముఖ్‌లు గ్రామాల్లో చేపట్టిన పెత్తందారితనంపై ఎదురు తిరిగి వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన వీరోచిత పోరాట యోధుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కాసం కృష్ణమూర్తి అని అన్నారు. దేశముఖ్‌ల విలాసాలకు అయ్యే ఖర్చును జనం నుంచి బలవంతంగా వసూలు చేసేవారని, అదిచూసిన కృష్ణమూర్తి ఫ్యూడల్ రాచరిక పాలనకు, కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పుచ్చలపల్లి సుందరయ్య పిలుపుమేరకు పాల్గొని గ్రామాల విముక్తి చేస్తూ 10 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములను పేదలకు పంచే పోరాటం చేశారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాతగా, ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షుడిగా, కూలీ భూమి సంక్షేమ పథకాలపై అనేక పోరాటాలు నిర్వహించిన మహాయోధుడని కొనియాడారు. ఆయన చూపిన బాటలో ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.ఎశోభు, దశరథ, డి.కుమార్, సుజాత, సిహెచ్ నర్సింలు, బి.నర్సింలు,పి.తుల్జారాం,కే. లక్ష్మణ్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవునూరు ఎస్సీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

వట్‌పల్లి మండలంలోని దేవునూరు గ్రామంలో గల ఎస్సీ హాస్టల్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి అఖిలేష్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. దేవునూరు ఎస్సీ హాస్టల్ సమస్యలను పట్టించుకునే నాథులే కరువయ్యారన్నారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యంగా వహిస్తున్న వార్డెన్ పైన చర్యలు తీసుకోవాలని కోరారు. వసతి గృహంలో 73 మంది విద్యార్థులు ఉన్నట్టు రికార్డులో ఉన్నప్పటికీ వాస్తవంగా 40 మంది విద్యార్థులు కూడా ఉండడం లేదన్నారు. హాస్టల్ వార్డెన్ ఎప్పుడు వస్తారో తెలియదని.. సమస్యలు ఎవరితో చెప్పుకోవాలో తెలియక విద్యార్థులు తల్లిదండ్రులకు చెప్పడంతో.. వారు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. నాణ్యత లేని భోజనం పెట్టడంతో విద్యార్థులు అనారోగ్యానికి గురై విద్యకు దూరమయ్యే పరిస్థితి వస్తున్నదన్నారు. కాబట్టి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయ వాలని కోరారు.లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో జిల్లా కమిటీసభ్యులు, అర్జున్,విగ్నేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

21 కిలోల గంజాయి పట్టివేత



నవతెలంగాణ-మనూర్

మండలంలోని బోరంచ శివారులో 21కిలోల ఎండు గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఖేడ్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాలు ప్రకారం.. రానాపూర్‌తాండాకు చెందిన రాథోడ్ మోహన్ ఎండు గంజాయి తరలిస్తున్నాడనే నమ్మదగిన సమాచా రంతో.. బోరంచ శివారులో నిందితుడిని పట్టుకున్నట్టు చెప్పారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
3
శుక్రవారం | 02 ఆగస్టు 2024 | www.navatelangana.com

ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి.



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

వాహనాలు నడిపేవారు సరైన ధ్రువపత్రాలు లేకుండా తమ వాహనాలు నడిపితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి పేర్కొన్నారు. మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పెద్ద శంకరంపేటలో గురువారం మార్కెట్ కావడంతో స్పెషల్ డ్రైవ్ పోలీసులతో నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేస్తూ సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకోన్నామన్నారు. పెద్ద శంకరంపేట లో గురువారం మార్కెట్ (సంత) ఉండడంతో తరచుగా సెల్ ఫోన్ దొంగతనాలు జరుగుతున్నాయని స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పేట ఎస్ఐ శంకర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హలో మాల.. ఛలో ఢిల్లీ



నవతెలంగాణ-నిజాంపేట్

'హలో మాల ఛలో ఢిల్లీ ' కార్యక్రమం ఆగస్టు 7 ,8 ,9 తేదీలలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో దీక్షలు ఉన్నందున, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మండల కేంద్రంలోని కొత్త బస్టాప్ వద్ద జాతీయ మాల మహానాడు కరపత్రాన్ని మండల మాల మహానాడు అధ్యక్షుడు బండారి చంద్రయ్య ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు మొదలుపెట్టిందే మాల మహానాడు అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వార్థ రాజకీయాల కోసం మాల మాదిగలను విడదీస్తున్నారని విభజించు పాలించు అనే సిద్ధాంతాలను అవలంబిస్తున్నాయన్నారు. మాల మాదిగలు కలిసి ఉంటే రాజకీయ మనుగడ దక్కదనే ఉద్దేశంతోనే రిజర్వేషన్ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుబాసి సంజీవ్, మండల ప్రచార కార్యదర్శి రాగుల బాబు, ఉపాధ్యక్షుడు బండారిఎల్లమ్ , బండారి సిద్ధ రాములు, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తున్న 'నవతెలంగాణ'

- తుక్కాపూర్ ఆంజనేయులు



నవతెలంగాణ- కొల్చారం

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే "నవతెలంగాణ" తెలుగు దినపత్రిక 9వ వార్షికోత్సవం చేసుకోవడం శుభదాయకమని మండలంలోని తుక్కాపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయుడు దొడ్లె ఆంజనేయులు అన్నారు. గురువారం ఆయన "నవతెలంగాణ" తో మాట్లాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తూ పత్రికారంగంలో దూసుకుపోతున్న "నవతెలంగాణ" పత్రికకు ప్రజల ఆదరణ నిరంతరం ఉంటుందన్నారు. అనునిత్యం ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వానికి చేరవేస్తూ సమస్యల పరిష్కారానికి సరైన మార్గం చూపడంలో "నవతెలంగాణ" ముందు వరుసలో నిలిచిందని తెలిపారు. పేదల పత్రికగా ప్రజల గొంతుకగా నిలిచిన "నవతెలంగాణ" మరెన్నో వసంతాలు చేసుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఎం దిష్టిబొమ్మ దహనం

- శాసనసభ సాక్షిగా సీఎం క్షమాపణలు చెప్పాలి
- బీఆర్ఎస్ నాయకుల డిమాండ్



నవతెలంగాణ-మెదక్ టౌన్

శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ మహిళా శాసనసభ్యుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ, సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలని మెదక్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట బస్టాండ్ రోడ్డుపై సీఎం దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. అనంతరం రహదారి నిర్బంధం చేసి డౌన్ డౌన్ రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఈ అహంకారపు ధోరణి మానుకోవాలని, మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు పథకాలు, వాటిలో ఉన్న ఉప పథకాలు వెంటనే అమలు చేయాలని, తెలంగాణలో ప్రజా పాలన కాదు రాక్షస పాలన కొనసాగుతుందని తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డమీద కృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, చింతల నరసింహులు, కౌన్సిలర్స్ భీమిలి కిషోర్ కుమార్, వంజరి జయరాజ్, ప్రభు రెడ్డి, కసాపురం మధు, మాజీ కౌన్సిలర్స్ పెరిక కిషన్, ఏనుగుల రాజు, గోవిందు, అంకం చంద్రకళ, కిరణ్, చాన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ- నిజాంపేట

మాల మాదిగలకు వర్గీకరణ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి మాదిగల కోరిక మేరకు రిజర్వేషన్ చేయడానికి అనుకూలమేని మాట్లాడడంతో మండల కేంద్రంలోని కొత్త బస్టాప్ వద్ద మాదిగ సోదరులు టపాకాయలు కాలుస్తూ మిఠాయిలు పంచుకున్నారు. మందకృష్ణ మాదిగ, ముఖ్యమంత్రి చిత్రపటానికి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు మాదిగలకు అనుకూలంగా వర్గీకరణ విషయంలో తీర్పు చెప్పడంతో గురువారం మందకృష్ణ మాదిగ, ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే రోహిత్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారన్నారు. గత 30 ఏళ్ల నుంచి ఏ, బీ, సీ, డీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే వర్గీకరణ సాధ్యమైంది అన్నారు. పోరాటంలో అసువులు బాసిన ఉద్యమ నాయకులకు జోహార్లని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేందర్, బక్కన్న గారి లింగం గౌడ్, కొమ్మాట సామ్మ బాబు, గరుగుల సుధాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ శ్రీనివాస్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాల కోసం ఉపాధ్యాయులకు శిక్షణ

- మండల విద్యాధికారి నీలకంఠం



నవతెలంగాణ- కొల్చారం

నేషనల్ అచీవ్ మెంట్ సర్వేలో బాగంగా 2024 లో విద్యార్థుల యొక్క మెరుగైన ఫలితాల కోసం మండలంలోని ఆయా ప్రాథమిక స్థాయి ఉపాధ్యా యులందరికీ రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని మండల విద్యాధికారి నీలకంఠం అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రం కొల్చారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి మాట్లాడారు. మొదటి రోజు 50 శాతం, రెండవ రోజు50 శాతం మంది ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారని తెలిపారు. విద్యార్థుల్లో మెరుగైన నైపుణ్యాలు సాధించడానికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎన్‌సీఇఆర్‌టీ నిర్దేశించిన సామర్థ్యాలను విద్యార్థులకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను సంసిద్ధత చేయాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, సమయపాలన పాటించే విధంగా ఉపాధ్యాయులు పెంపొందించాలన్నారు. మండల నోడల్ అధికారి సత్యనారాయణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, రిసోర్స్ పర్సన్ లు సత్యనారాయణ, కరుణాకర్, శ్రీరామ్, ఏగొండ తో పాటు మండల కాంప్లెక్స్ సిబ్బంది సంపత్ కుమార్, రాజశేఖర్, సాయి, రాములు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పేట కళాశాల ప్రిన్సిపాల్ బదిలీ

నవతెలంగాణ- పెద్ద శంకరం పేట

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అవనీష్ రెడ్డి బదిలీ అయ్యారు. ఆయనను సంగారెడ్డి జిల్లా పుల్కల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ చేశారు. గత 2017 నుంచి ఆయన ఇక్కడ పని చేస్తున్నారు. కాగా నూతన ప్రిన్సిపాల్ గా హైదరాబాద్ విద్యానగర్ నుంచి శోభా రాణి ఈ రోజు పదవి బాధ్యతలు స్వీకరించారు.

రహదారి ఇలా.. వెళ్లేది ఎలా?

- పోతంశెట్టిపల్లి చౌరస్తాలో దుస్థితి



నవతెలంగాణ- కొల్చారం

మెదక్, హైదరాబాద్, సంగారెడ్డి ప్రధాన రహదారి పై పోతంశెట్టిపల్లి చౌరస్తాలో ఇటీవల కురిసిన వర్షానికి పెద్ద గోతి ఏర్పడి నీరు నిలవడంతో ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. చాలా రోజుల నుంచి ఇలాగే ఉండటంతో వాహనాదారులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనునిత్యం ద్విచక్ర వాహనాలతో మొదలుకుని పెద్ద వాహనాలు సైతం తిరిగేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాహనదారులు వాపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల్లో నీళ్లు నిలవడంతో రోడ్లు నీటిమడుగులను తలపిస్తున్నాయి. ఇలాంటి గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారుతాయని తక్షణమే అధికారులు, పాలకులు పట్టించుకుని రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నగరం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కాస్తి సిద్ధ రాములు, బోదాసు యాదగిరి, కుటుంబాలకు ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్ ఒక్కొక్కరికి రూ.5 వేలు, 25 కిలోల బియ్యం , చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. సంపాదించిన దాంట్లో కొంత పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందజేయడం సంతృప్తిని ఇస్తుందన్నారు. కుల, మతాలకతీతంగా నిరుపేదలు ఎవరూన్నా సహాయపడతానన్నారు. నగరం గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలు డాక్టర్ మోహన్ నాయక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గేమ్ సింగ్, సుభాష్, సురేష్, పాల్గొన్నారు

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

నవతెలంగాణ - తూప్రాన్

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, ప్రస్తుతం కొనసాగుతున్న ఉద్యోగ నియామక పరీక్షల్లో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా నాయకులు బాలసాయి హరిప్రసాద్ స్వాగతిస్తున్నామన్నారు. సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ అంశంపై జరిగిన చర్చలో మాదిగలకు అనుకూలమైన తీర్పును ఇచ్చిన న్యాయమూర్తులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ(ఎం), సీపీఐ ఇతర రాజకీయ పార్టీలకు నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆర్డినెన్స్ తెచ్చైనా ముందుగా తెలంగాణలోనే వర్గీకరణ అమలుచేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం సంతోషకరమన్నారు. విద్య, ఉద్యోగ, ఇతర రంగాల్లో మాదిగ, మాదిగ ఉపకులాలకు ప్రయోజనం చేకూరేలా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందంటూ అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏ, బీ, సీ, డీ వర్గీకరణ అమలుపై అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతోన్న ఉద్యోగ నియామకాల ప్రక్రియలో కూడా మాదిగ, మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు చర్యలు చేపడుతామని, అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన వెంటనే రిజర్వేషన్ల వర్గీకరణ అంశంపై 2023 డిసెంబర్ 23న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, అడ్వొకేట్ జనరల్ ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టులో కేసు విజయవంతం కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గత 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం చేశామన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పార్లమెంట్‌లో, సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ బిల్ ఆమోదం పొందాలని 3 సార్లు దీక్ష చేశారన్నారు. న్యూఢిల్లీలో పోలీసులు దీక్షలు భగ్నం చేసే ప్రయత్నాలు చేసినా, బెదరకుండా, భయపడకుండా జంతర్ మంతర్‌లోనే దీక్షలు చేశామన్నారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తల కృషి ఫలితమే ఈరోజు సుప్రీంకోర్టు తీర్పు అని, ఎస్సీ వర్గీకరణ వల్ల ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు, మాదిగ ఉప కులాలకు న్యాయం జరగబోతుందని సంతోషం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ - తూప్రాన్

గురువారం రోజున సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిన సందర్భంగా మాసాయిపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి మాట్లాడుతూ అంతిమ విజయం మాదిగలదేనని, ముప్పైఏండ్ల సుధీర్ఘ దండోర ఉద్యమకల నెరవేరిందన్నారు. ఇక ఎస్సీ వర్గీకరణను అమలు చేసే భాధ్యత రాష్ట్ర ప్రభుత్వలదేనన్నారు. కాలయాపన చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన అలుపెరుగని ఉద్యమ ఫలితంగానే సుప్రీం కోర్టు తీర్పు, అంతిమంగా మాదిగలు విజయం సాధించారన్నారు. 30 ఏండ్ల సుధీర్ఘ ఉద్యమానికి అండగా నిలిచిన అన్ని పార్టీలకు, సంఘాలకు, ప్రజాస్వామిక వాదులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.





.నవతెలంగాణ- కొల్చారం

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ధర్మాసనం రాష్ట్రాలకు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. అలాగే వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వెంటనే అసెంబ్లీలో స్పందించిన సీఎం రేవంత్ రెడ్డికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. 30 ఏళ్ల దండోరా ఉద్యమ కల నేటితో నెరవేరిందన్నారు. రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో వర్గీకరణ సామర్థనీయమని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కలిపిస్తూ ఆదేశాలు జారీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ప్రత్యక్షంగా పరోక్షంగా మానసికంగా ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా మద్దతు సహాయ సహకారాలు అందించిన అన్ని వర్గాల ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు.

నవతెలంగాణ- వెల్దుర్తి

మాదిగల ఉపకులాల వర్గీకరణ కోసం 30 ఏళ్ల సుదీర్ఘ దండోరా ఉద్యమ కల నెరవేరింది అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మాసాయిపేట యాదగిరి మాదిగ గురువారం మాసాయిపేట గ్రామంలో హర్షం వ్యక్తం చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లు అలుపెరుగని ఉద్యమ ఫలితంగానే తీర్పు అంతిమ విజయం ఆయనదేనని అన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమానికి అండగా నిలిచిన అన్ని పార్టీలకు సంఘాలకు ప్రజాస్వామ్య వాదులకు రుణపడి ఉంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం సుప్రీం తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని తెలపడం పట్ల హర్షధ్వనాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నారు.







నవతెలంగాణ పెద్ద శంకరంపేట్:

ఎస్సీ ఉప వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు పట్ల పెద్ద శంకరంపేట మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత 30 ఏళ్ల నుంచి మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పలుమార్లు విన్నవించారన్నారు. ఇచ్చిన హామీదృష్ట ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో ఎస్సీల వర్గీకరణ సాధ్యమైందని వివరించారు. ఎస్సీల వర్గీకరణ 30 ఏళ్ల పోరాటం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో సాకారమైందని పేర్కొన్నారు. గత కొన్నేళ్ల క్రితం ఏడుగురు సభ్యులతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వర్గీకరణ పై కమిషన్ ఏర్పాటు చేసిందన్నారు. ఆ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈరోజు వర్గీకరణకు అన్ని అడ్డంకులు తొలగిపోయాయని వివరించారు. గత 30 ఏళ్లుగా వర్గీకరణ పై పోరాడుతున్న ప్రతి ఒక్కరు ఈరోజు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు మాజీ సర్పంచులు సూర్యప్రకాష్ అశోక్, శ్రావణ్ కుమార్, మంగలి కృష్ణ శ్రీహరి, బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్‌ను వెంటనే పెంచాలి

- వికలాంగుల చట్టాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం
- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్



నవతెలంగాణ-మెదక్ టౌన్

వికలాంగుల పెన్షన్‌ను వెంటనే పెంచాలని, వికలాంగుల చట్టాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్, రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మెదక్ జిల్లా 7వ మహాసభ జిల్లా కార్యదర్శి కె యశోద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కె వెంకట్, యం అడివయ్య మాట్లాడుతూ 2011జనాభా లెక్కల ప్రకారం దేశంలో 2.21శాతం మంది వికలాంగులు ఉన్నారని, ఘణాంకలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సామాజిక ఘణాంకాల విభాగం విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం 19 శాతం మంది చూపు, వినికిడి లోపం కలిగి ఉన్నారని, 8శాతం మంది బహుళ వైకల్యం కలిగిన్నారని అన్నారు. 76శాతం మంది గ్రామీణ ప్రాంతంలో, 24శాతం మంది పట్టణ ప్రాంతంలో నివసిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ప్రభుత్వయేతర సౌకర్యాలు వికలాంగులకు అందడం లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యంతో ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. వికలాంగులపై జరుగుతున్న వేధింపులు అరికట్టెందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవలని అన్నారు. సామూహిక ప్రాంతాలన్నీ అవరోధ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసి 4 ఏండ్లు అవుతున్న ఎలాంటి పురోగతిలేదన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలు పర్యవేక్షణ కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో కో ఆర్డినేషన్ కమిటీలను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. మానసిక, ఆంటీజం, హిమోఫిలియా, సికిల్ సెల్ కండరాల క్షీనత వంటి వైకల్యాలు కలిగిన వికలాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మానసిక వైకల్యం కలిగిన విద్యార్థులు 5 లక్షల మంది ఉన్నారని వీరికి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో చదువుకునే హక్కు లేకుండా పోతుందని అన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను గుర్తించి వారికి విద్య అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆసరా పెన్షన్స్ ప్రతి నెల పంపిణీ చేయకపోవడం వలన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. పెన్షన్ పెంచకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ మహాసభల్లో జిల్లా నాయకులు బస్వారాజు, దుర్గ, నర్సయ్యలతో పాటు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డీవైఎస్ఓ సేవలు అభినందనీయం

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



నవతెలంగాణ-మెదక్‌టౌన్

మెదక్ జిల్లా డీవైఎస్ఓగా ఆర్. నాగరాజు మూడేళ్ల పాటు సమర్థవంతంగా విధులు నిర్వహించారని అదనపు కలెక్టర్ డి.వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. గురువారం స్థానిక టీఎన్‌జీఓ భవన్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని నాగరాజు సేవలను కొనియాడారు. మూడేళ్ల సమయంలోనే ఎన్నో నిధులు తీసుకువచ్చరన్నారు. నాగరాజుకు ఏ పని కేటాయించిన నిజాయితీతో పని చేసేవారని కొనియాడారు. భవిష్యత్తులో కచ్చితంగా నాగరాజు సేవలు ఉపయోగించుకుంటామని అన్నారు. స్టేడియం అభివృద్ధి ఎంతో కష్టపడ్డారని, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉపాధి కల్పించాలన్నారు. ఇలాంటి అధికారులు ఉండడం మంచి పరిణామం అని కొనియాడారు. మెదక్ జిల్లాలో క్రీడాకారులకు, క్రీడల అభివృద్ధి కొరకు ఎనలేని సేవలు అందించారన్నారు. క్రీడల కోసం, క్రీడాకారుల కోసం ముందుండి నడిపించే స్పోర్ట్స్ ఫౌండేషన్ క్రీడల అభివృద్ధికి తోడ్పడిన నాగరాజును సన్మానించడం వల్ల క్రీడలను, క్రీడాకారులను గౌరవించినట్టు అవుతుందన్నారు. అలాగే ఇటీవలే నూతనంగా మెదక్ జిల్లా డీవైఎస్ఓగా పూర్తి బాధ్యతలు తీసుకున్న వై.దామోదర్ రెడ్డికి స్వాగత కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీవైఎస్ఓ డి.దామోదర్ రెడ్డి, టీఎన్‌జీఓ అధ్యక్షులు నరేందర్, స్పోర్ట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బివి శివశంకర్ రావు, మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, సిద్ధార్థ విద్య సంస్థల చైర్మెన్ శ్రీనివాస్, పీఈటీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాస్ రావు, భట్టి ఉదయ్ మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు ఎంఎల్‌న్ రెడ్డి, అధ్యక్షుడు జుభేర్ హైమద్, కార్యదర్శి నందిని, కౌన్సిలర్లతో పాటు పీడీలు, పీటీలు, క్రీడాకారులు క్రీడా అభిమానులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

డీసెట్ ధ్రువపత్రాల పరిశీలకు 223 మంది హాజరు



నవతెలంగాణ-హవేలీఘనపూర్

జిల్లా విద్యాశిక్షణ సంస్థలో నిర్వహించిన డీసెట్ ధ్రువపత్రాల పరిశీలనకు 223 మంది హాజరైనట్లు డైట్ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని డైట్ కళాశాలలో మొదటి రోజు అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలించినట్లు డైట్ ప్రిన్సిపాల్ రమేష్ బాబు తెలిపారు. డీసెట్ అభ్యర్థులు తమ వెంట అవసరమైన అన్ని ధ్రువపత్రాలను వెంట తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ప్రవీణ్, త్రిమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అవసరాల మేరకే తపాలా పొదుపు పథకాలు

- సంగారెడ్డి పోస్టల్ ఎస్పీ ఎల్వీ మురళి కుమార్



నవతెలంగాణపెద్దశెంకరంపేట :

ప్రజల అవసరాలకు అనుగుణంగానే తపాల శాఖలో మంచి పొదుపు పథకాలు ఉన్నాయని వీటిని ప్రజలు సద్విని పరుచుకోవాలని సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ ఎల్వీ మురళి కుమార్ సూచించారు. గురువారం సంగారెడ్డి డివిజన్ పరిధిలోని టెంకటి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌ను పోస్టల్ ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ పలు రికార్డులను పరిశీలిలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పోస్టల్ ఎస్పీ మాట్లాడుతూ తపాల శాఖలో కుటుంబానికి భరోసానిచ్చే మంచి పొదుపు, బీమా పథకాలు ఉన్నాయని అన్నారు. గ్రూప్ ఆక్సిడెంట్ గార్డ్ పాలసీలను ప్రతి ఒక్కరు తప్పకుండా తీసుకోవాలని కోరారు. వార్షిక ప్రీమియం రూ.555, రూ.755 ఒకసారి చెల్లిస్తే వరకు 10, 15 లక్షల యాక్సిడెంట్ రిస్క్ కవరేజీ బీమా ఉంటుందని తెలిపారు. అలాగే సేవింగ్, రికరింగ్, సుకన్య సమృద్ధి అకౌంట్, గ్రామీణ తపాలా జీవిత బీమా వంటి మంచి పథకాలు ఉన్నాయని ఎస్పీ వివరించారు. తపాల ఉద్యోగులు కూడా రోజు సమయపాలన పాటించి గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తిరిగి పోస్టల్ పథకాలు ప్రజలకు వివరించి వారు వివిధ స్కీమ్‌లలో చేరేలా కృషి చేయాలని సూచించారు. డైరెక్టరేట్ ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రతి ఒక్క డ్రైవ్ ను తపాలా ఉద్యోగులు అందరు తప్పనిసరిగా ఇచ్చిన టార్గెట్‌లను పూర్తి చేసి ప్రత్యేక డ్రైవ్‌లను విజయవంతం చేయాలని కోరారు. పోస్టల్ ఎస్పీ వెంట టెంకటి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ విజయ్ కుమార్, ఏబీపీఎం, మురళి వున్నారు.

క్రాప్‌లోన్ తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తారు


- జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు



నవతెలంగాణ -వెల్దుర్తి

మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ రుణమాఫీ గురించి గురువారం రైతులతో మాట్లాడారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు క్రాప్ లోన్ తీసుకున్న వారందరికీ రుణమాఫీ చేస్తారని అన్నారు. రుణమాఫీ కానీ రైతులకు రైతు వేదికలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి వద్దకు వెళ్ళితే ఏ సమస్య వలన రుణమాఫీ జరగలేదు అనే విషయాన్ని చెప్తారని సూచించారు. రైతు బీమా కొరకు కొత్తగా పట్టా పాస్ బుక్కులు వచ్చిన రైతులందరూ కూడా రైతు బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. రైతు బీమా కొరకు చివరి తేదీ 2024 ఆగస్టు 5 వరకు అప్లికేషన్ అందజేయాలని సూచించారు. మాసాయిపేట గ్రామంలో ఫర్టిలైజర్ దుకాణాలను కౌడిపల్లి వ్యవసాయ సంచాలకులు పుణ్యవతి తనిఖీలు నిర్వహించారు. ఏఈఓలు రజిత, రేవతి రైతులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



నవతెలంగాణ-నిజాంపేట

సమగ్ర శిశువు అభివృద్ధి అధికారిని రామాయంపేట ప్రాజెక్టు నిజాంపేట మండల సూపర్వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గురువారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్ల చేత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సూపర్వైజర్ లక్ష్మీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 1వ తేదీ నుంచి 7 తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింలు అంగన్వాడీ టీచర్ అరుణ, మణెమ్మ, దుర్గేశ్వరి, రేణుక, సుగుణమ్మ, ఆశా వర్కర్లు బండారి లక్ష్మీ, అనిత, బాలమణి, కారోబార్ కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

- ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి దిష్టిబొమ్మల దహనం

నవతెలంగాణ - నర్సాపూర్

శాసన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ మహిళా శాసనసభ్యుల సబితా రెడ్డి, సునీత రెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల అందుకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సాపూర్ బస్టాండ్ ముందు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రుల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ బల్దియా అధ్యక్షులు దుర్గప్ప గారి అశోక్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చంద్రా గౌడ్ , జిల్లా జెడ్పీ కో ఆప్షన్ మన్సూర్, యువ నాయకులు వాకిటి శ్రీనివాస్ రెడ్డి, శశిధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్, మాజీ జెడ్పీటీసీలు బాబ్యా నాయక్, చౌటి జగదీష్, అమర్ సింగ్, మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు.



తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరం



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్వైజర్ భాగ్యమ్మ అన్నారు. అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పెద్ద శంకరంపేటలోని పూసలగలి అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. నవజాత శిశువులకు తల్లిపాలు అందించడం వలన రోగ నిరోధక శక్తి అత్యధికంగా లభిస్తుందని పుట్టిన వెంటనే పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సరళ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -పాపన్నపేట

పాపన్నపేట మండల పరిధిలోని బాచారం గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టత గురించి సూపర్వైజర్ మంజుల వివరించారు. ఈ వారోత్సవాలు ఆగస్టు ఒకటి నుంచి ఏడు వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ మంజుల అంగన్వాడి టీచర్లు, మంగ సంధ్యారాణితో పాటు తల్లులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
శుక్రవారం | 02 ఆగస్టు 2024 | www.navatelangana.com

పంచాయతీ కార్యదర్శి సేవలు అభినందనీయం



నవతెలంగాణ-తొగుట

పంచాయతీ కార్యదర్శి సేవలు అభినందనీయం అని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మిద్దె సంతోష్ అన్నారు. గురువారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నర్సింగరావును కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం సంతోష్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిగా గ్రామానికి ఉత్తమ సేవలు అందించారని అన్నారు. బదిలీపై ఎన్సాన్ పల్లికి వెళుతున్న ఆయన అక్కడ ఉత్తమ సేవలు అందించాలని కోరారు. నూతనంగా వెంకటరావుపేట పంచాయతీ కార్యదర్శిగా విధులో చేరిన రవీందర్‌ను సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు బెజ్జనబోయిన ప్రవీణ్, మహమ్మద్ షఫీ, స్వామి చరణ్, ప్రశాంత్, శేఖర్, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



నవతెలంగాణ-మద్దూరు

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మద్దూరు మండల కేంద్రంలోని అంగన్వాడీ ఒకటవ సెంటర్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ పుష్పలత, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలని. ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని కోరారు. పిల్లలను బరువు, ఎత్తు, ఎప్పటికప్పుడు చూడాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. గర్భిణులు పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు యాకమ్మ, దుర్గలత, మౌనిక, ఆశా కార్యకర్త శోభ, తదితరులు పాల్గొన్నారు

పేదల హక్కుల కోసం పోరాడిన నేత కాచం కృష్ణమూర్తి



- రాళ్ళబండి శశిధర్

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు వ్యవసాయ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కాచం కృష్ణమూర్తి పేదల హక్కుల కోసం పోరాడిన నేతని, ఆయన 18వ వర్ధంతి సందర్భంగా గురువారం సిద్దిపేట జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్ళబండి శశిధర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శశిధర్ మాట్లాడుతూ అమరజీవి కాచం కృష్ణమూర్తి కష్ట జీవుల హక్కుల కోసం, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం ప్రారంభమైన తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట ఉద్యమం అంచేలంచేలుగా ఎదిగి నిజాం నిరంకుశ రాజరికన్ని అంతం చేసి, భూస్వాముల నుంచి 10 లక్షల ఎకరాలభూమి భూమిలేని పేదలకు పంచడంలో ప్రధాన పాత్ర పోషించాడన్నారు. 3 వేల గ్రామాల విముక్తి చేసే ఈ గ్రామాలను ప్రజారాజ్యాలను ఏర్పాటు చేసుకోన్నారు. ఈ ఉద్యమానికి సారాధ్యం వహించి ప్రజలను చైతన్యపరిచింది. పేద ప్రజల హక్కుల కోసం, కూలి, భూమి పోరాటాలే వారికి నిజమైన నివాళిని అన్నారు. నాయకులు కాముని గోపాలస్వామి, చొప్పరి రవికుమార్, ఐద్వా నాయకురాలు జాలిగపు శిరీష, వంగ రవీందర్ రెడ్డి, అంజయ్య, చంద్రకళ,అభినవ్, జనార్ధన్, పాల్గొన్నారు.

గుండెపోటుతో భూ నిర్వాసితుడు మృతి

- భూమిపై పట్టా ఇవ్వాలని అడిగిన నిర్వాసితులు



నవతెలంగాణ -గజ్వేల్

గుండెపోటుతో భూ నిర్వాసితుడు మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్ పల్లిలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు గ్రామస్తుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రైతు బోండ్ల పోచయ్య (34) ఆయనతోపాటు మరో తమ్ముళ్లకు మొత్తం నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ కాలనీ నిర్మించేందుకు భూమిని తీసుకున్నారు. భూమికి భూమి ఇస్తామని ప్రభుత్వం ముగ్గురికి 12 గంటల చొప్పున భూమిని కేటయించింది. ఈ భూమికి పట్టా ఇవ్వాలని గత ఏడాది నర పాటు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయింది. దీంతో విసిగిపోయిన బాధితుడు జులై 31న గజ్వేల్ ఆర్‌డీఓ, తహసీల్దారులను కలిసి పట్టా ఇవ్వాలని మరోసారి పెట్టుకున్నారు. స్థానిక రెవెన్యూ అధికారికి ఆదేశాలు ఇస్తామని చెప్పారు. అదే సమయంలో రైతు పోచయ్య అస్వస్థకు గురయ్యారు. వెంటనే గజ్వేల్ ఆస్పత్రికి తరలించడంతో ఆర్వీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. భూమి పట్టా ఇవ్వకపోవడం వల్లనే చనిపోయినట్లు గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపారు. పోచయ్య కుటుంబానికి వెంటనే భూమి పట్టా ఇచ్చి ఆదుకోవాలని స్థానిక కౌన్సిలర్ శ్యామల మల్లేశం యాదవ్ అధికారులను కోరారు. అధికారుల మూలంగానే ముట్రాజ్ పల్లి లో 80 శాతం రైతులు భూములు కోల్పోయారని వారికి ఎలాంటి భద్రత భరోసా ఇవ్వలేదని ఆవేదన చెందారు. భూమిని నమ్ముకుని ఉన్న రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. 8 నెలలుగా తిరుగుతున్న పోచయ్యకు పట్టాలు ఇవ్వకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడదని చెప్పారు. కలెక్టర్ స్థాయి అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని ముట్రాస్పల్లిలో భూ బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో పోచయ్య కుటుంబాన్ని ఎఫ్‌డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి పరమార్శించారు. బాధితులకి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన గచ్చుబాయి బాలరాజు రూ.15వేలు చంద్రశేఖర్ 17వేల సీఎం ఆర్ఎఫ్ చెక్కులను మాజీ ఎంపీపీ పాండు గౌడ్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ పేదప్రజల ఆదుకునేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చారు.

గజ్వేల్‌లో ఎమ్మార్పీఎస్ సంబరాలు



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి అనంతరం, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాకాయలు పేల్చి, స్వీట్స్ పంచుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్, మైస రాములు, చేబర్తి యాదగిరి మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సారధ్యంలో మూడు దశాబ్దాలకు పైగా సాగిన పోరాటంలో గురువారం సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు తీర్పు వచ్చిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారని, చరిత్రలో లిఖించదగ్గ రోజు అని రాబోయే రోజుల్లో మాదిగ జాతికి మంచి రోజులు రాబోతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజేఎఫ్ నాయకులు జాలని యాదగిరి, మరాటి కృష్ణమూర్తి, ఎమ్మార్పీఎస్ నాయకులు దుబ్బాక యాదగిరి, ముంద్రాతి కృష్ణ, చేబర్తి శ్యామల, స్వామి, రవి, తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధి ఆర్టీసీ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ -నంగునూరు

విద్యాభివృద్ధికి ఆర్టీసీ ప్రవేశ పెట్టిన పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్ సూచించారు. గురువారం నంగునూరు మండలం మగ్దుంపూర్ పాఠశాలలో చదివే విద్యార్థులకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సిద్దిపేట డిపోకు చెందిన మండల, గ్రామ బస్ అధికారులు ఎన్. రవీందర్, ఎండీ. జహీర్‌ల ఆధ్వర్యంలో ఉచిత బస్ పాసులను అందించారు. బస్ పాసు దరఖాస్తు ఫారాలకు నంగునూరు, చిన్నకోడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య ఆర్థిక సహాయం అందించారు. దీంతో ఆర్టీసీ అధికారులు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుల నుంచి వివరాలను సేకరించారు. ఈ వివరాలతో విద్యార్థుల నుంచి దరఖాస్తులు తీసుకుని వెళ్ళారు. బస్ పాసులు మంజూరు అవడంతో గురువారం ఉదయం వీటిని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు ఆధార్ కార్డును చూపి ఉచితంగా ప్రయాణించే సౌకర్యం ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద కల్పించిందని తెలిపారు. అర్హులైన బాలురకు పాఠశాలలో చదువుకునేందుకు ఉచిత పాసులు అందిస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులు వీటిని వినియోగించుకుని క్రమం తప్పకుండా బడికి వచ్చి చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశు రాములు, బి.సత్తయ్య, దీకొండ గోవర్ధన్, కాంగ్రెస్ నాయకుడు అచ్చిన సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో గురువారం తెల్లవారు జామున సామల భూలక్ష్మీ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. నిరుపేద కుటుంబ పరిస్థితి గురించి తెలుసుకున్న పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ సిద్దు ఆధ్వర్యంలో నాలుగు వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు ఆకుబత్తిని రాము, దాసరి రవికుమార్, బొజ్జ మహేష్, కారంపురి వైకుంఠం, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం.. ప్రజల పక్షమే



నవతెలంగాణ-గజ్వేల్

అనుదినం ప్రజల పక్షం అంటూ అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, అంశాలతో పాటు పేదల జీవనశైలిని ప్రతిబింబించేలా ప్రజలకు అక్షర రూపంలో కండ్లకు కట్టినట్లు ప్రచురిస్తున్న నవతెలంగాణ దినపత్రిక తొమ్మిది ఏళ్ల పాటు ప్రజలకు చేరువగా ఉంటూ ముందుకు సాగుతుంది. నవతెలంగాణ సిబ్బంది రెక్కల ఆధారంగా నేటి పోటీ ప్రపంచంలో తనకు తానే సాటేనని చాటుతుంది. నాకు ఎవరు పోటీలేరు నేను ఎవరికి పోటీ కాను అనే విధంగా ప్రజల మన్నలు పొందుతుంది. 9 ఏళ్ల పూర్తి చేసుకుని పదవ వార్షికోత్సవంలోకి అడుగుపెడుతున్న నవతెలంగాణపై గజ్వేల్ ప్రముఖుల స్పందన చూద్దాం. ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభం, తెలుగు రాష్ట్రాల లోక్‌సత్తా సమనీయకర్త, బండారు రామ్మోహన్ రావు. ప్రజాస్వామ్యంలో నాలుగువ స్తంభముగా పేర్కొంటున్న మీడియా పత్రిక విలువలను కాపాడుతూ రాష్ట్ర ప్రజా సమస్యలతో పాటు దేశవ్యాప్తంగా ప్రజల న్యాయమైన సంస్థలపై ప్రతిస్పందిస్తూ ముందుకు సాగుతుంది. సమాజానికి సేవ చేస్తున్న నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు.

ప్రజల పక్షాన ఏకైక పత్రిక
- సామాజిక కార్యకర్త పులి రాజు

ప్రజల పక్షాన నిలబడే ఏకైక ప్రజల పత్రిక నవతెలంగాణ. ఈ సమాజంలో అన్ని రాజకీయ పార్టీలకు ఒక పత్రిక ఉన్న కూడా ముఖ్యంగా ప్రజల పక్షాన నిలబడే నిబద్ధత ఉన్న పత్రిక నవతెలంగాణ. ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన నిలబడి వారిదిగా పనిచేస్తూ ముందుకు వెళుతుంది. ప్రజల గొంతుకగా మారింది. పత్రిక పట్ల ప్రజలకు ఉన్న ఆదరాభిమానులను భవిష్యత్తులో కూడా ఇలాగానే కొనసాగాలని మిగతా పత్రికలు అన్నిటికీ దిక్సూచి కావాలని ఆకాంక్షిస్తున్న.

యువత చైతన్యంలో నవతెలంగాణ.
దేశ బోయిన నర్సింహులు, యువజన సంఘాల జాతీయ ప్రధాన కార్యదర్శి.

యువతను చైతన్య పరుస్తూ అన్ని సామాజిక వర్గాలకు, అన్ని వర్గాలకు ప్రాధాన్యతమిస్తూ వారి చైతన్యానికి నడుము బిగిస్తుంది. గజ్వేల్ ప్రాంతంలో నవ తెలంగాణ ప్రజా చైతన్యంలో ఒక దీపికగా పనిచేస్తుంది. నిత్యం రాష్ట్ర ప్రజలకు ఉదయమే ముంగిట ఉంటున్న నవతెలంగాణ దినపత్రిక మునుముందు మరిన్ని శిఖరాలు అధిరోహించాలి. సమాజంలో పత్రిక పాత్ర చాలా క్రియాశీలకమైనది. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల స్థితిగతులు సమాజంలో అరాచకాలు అసమాన తలపై నిర్భయంగా రాసే ఏకైక పత్రిక నవతెలంగాణ ప్రజలకు భరోసా ఇస్తున్న పత్రికగా 9 ఏళ్లు ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ప్రజల పక్షాన నిలబడి కొట్లాడుతుంది.

భూ విస్తీర్ణం రికార్డులను పరిశీలించి మ్యాప్ సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ఎచ్ఎండీఏ పరిధిలోని జిల్లాలో గల మర్కుక్, ములుగు, వర్గల్ మండలాల్లో చెరువులు, కుంటలకు సంభందించిన భద్రత చర్యల చేపట్టాలని, భూ విస్తీర్ణం రికార్డులను పరిశీలించి మ్యాప్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయా మండల రెవెన్యూ, నీటిపారుదల, భూ సర్వే అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎచ్ఎండీఏ పరిధిలో జిల్లాలోని 3 మండలాల్లో మొత్తం చెరువులు, కుంటలను సర్వే అధికారులు భూ విస్తీర్ణం రికార్డులను పరిశీలించి మ్యాప్‌లను సిద్ధం చెయ్యాలి. మండల రెవెన్యూ, భూ సర్వే, నీటిపారుదల శాఖ అధికారులు ఆయా చెరువులు, కుంటల ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి. ఆయా గ్రామా పంచాయతీలలో వాటి భూ సర్వే మ్యాప్, సర్వే నంబర్‌లను గోడపై అతికించాలి. ఎచ్ఎండీఏ అధికారుల మార్గదర్శకాల ప్రకారం ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, వాటి భద్రత చర్యల గుర్చి చర్చించాలని అధికారులకు తెలిపారు. సమన్వయంతో ఈ భద్రత చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీఓ బన్సీలాల్, ఏడీ సర్వేలాండ్ వినయ్ కూమార్, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్, ఆయా మండల తహసీల్దార్లు, సర్వేయర్లు, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెలలోనే విద్యార్థులకు క్రీడలు

- మూడంచెల విధానంలో ఎస్‌జీఎఫ్ పోటీలు



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అంత ప్రాధాన్యతిస్తుందో క్రీడలు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టుల భర్తీలో భాగంగా పీఈటీలను కూడా నియమిస్తుంది. ప్రతి ఏటా ఆగస్టు నెలలో నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలను ఈసారి కూడా నిర్వహించేందుకు కసరత్తు ప్రారంభించారు. నేపథ్యంలో ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) పోటీలు ఈ నెలలో ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర విద్యా శాఖ కమిషన్ నుంచి ఇందుకు సంబంధించిన షెడ్యూల్ విడుదలయ్యింది. మూడంచెల విధానంలో నిర్వహించాలని విద్యాశాఖ, మాధ్యమిక శాఖ అధికారులు జిల్లా పాఠశాలలు, కళాశాల క్రీడా సమాఖ్య నిర్వాహక కార్యదర్శులకు ఉత్తర్వులు జారీ చేశారు. నేరుగా జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించేవారు. ఇందులో జట్టుగా గాని, ఒక్కొక్కరుగా ఎంపిక చేసి వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపేవారు. మండల స్థాయిలో నిర్వహించకపోవడంతో ప్రతిభ ఉన్న చాలా మంది నష్టపోయేవారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో 80 వేలకుపైగా విద్యార్థులు చదువుతున్నారు. జూనియర్ కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్న వారున్నారు. వీరికి పోటీలు మంచి వేదిక కానున్నాయి.

మూడంచల పద్ధతి బాగు.

గ్రామీణ క్రీడా విభాగంలో ప్రభుత్వ నిర్వహించే క్రీడలు ఈసారి మూడంచల పద్ధతిని అమలు చేస్తున్నారు.

ఆగస్టు నెలలో రెండవ, మూడవ వారంలో ప్రతి ఏడాది క్రీడలు నిర్వహిస్తారు. ఈసారి కూడా అదే పద్ధతిలో నిర్వహించే అవకాశం కనిపిస్తుంది. ఆగస్టు చివరి వారంలో రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక పోటీలు ప్రారంభం కానున్నాయి. అండర్ 14, 17, విభాగాలలో పాఠశాల విద్యార్థులు, అండర్ 19 విభాగంలో ఇంటర్ విద్యార్థులకు, మండల, జిల్లా జోనల్ స్థాయిలో మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. మొదటగా మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు ఆయా క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తారు. ప్రతిభ చాటిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. ఇక్కడ ఎంపికైన వారు జోనల్ (ఉమ్మడి జిల్లా) స్థాయి పోటీలకు వెళ్తారు. ఇక్కడ ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు క్రీడారంగంలో తన నైపుణ్యాన్ని బయటకు తీసేందుకు ఈ క్రీడలు ఉపయోగపడతాయి. దీని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రత్యేక ఆగస్టు నెలలో ఈ క్రీడలను నిర్వహిస్తుంది.

జిల్లాలో మొత్తం పాఠశాలలు.

ఉన్నంత పాఠశాలలు.227, కస్తూర్బా పాఠశాలలు22, ఆదర్శ పాఠశాలు14, గురుకులాలు 32, ఏయిడేడ్ 1, ప్రయివేట్ పాఠశాలలు 242, జూనియర్ కళాశాలలు 20, ప్రయివేట్ జూనియర్ కళాశాలలు 31 వరకు ఉన్నాయి.

మున్సిపల్‌లో పెరగనున్న వార్డులు

- విలీనం లేకుంటే అయిదు పెరగనున్నాయి
- సర్కార్ ఆదేశాల కోసం ఎదురుచూపు



నవతెలంగాణ-గజ్వేల్

స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధం చేస్తుంది. బీసీ రిజర్వేషన్ల, ఓటర్ జాబితాను ఆగస్టు చివరి వారంలో పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడంతో అధికారులు పనిలో నిమగ్నమయ్యారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో సంగాపూర్, ముట్రాజ్‌పల్లి మధ్యన ఉన్న మల్లన్న సాగర్ ప్రాజెక్టు ముంపు గ్రామాలను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేస్తారా, లేక యదా విధంగా గ్రామపంచాయతీలుగా ఎన్నికల నిర్వహిస్తారా అనేది గజ్వేల్ ప్రాంతంలో ప్రధాన చర్చనియాంశంగా కొనసాగుతుంది. తమకు పది ఏళ్ల గ్రామపంచాయతీలుగా కొనసాగించాలని ప్రాజెక్టుకు భూములు, గ్రామాలు ఇచ్చే ముందు గ్రామ పంచాయతీలు తీర్మానం చేశాయి. అయితే గజ్వేల్ పట్టణానికి మల్లన్న సాగర్ నిర్వాసితులను ఇక్కడ కాలనీ ఏర్పాటు చేసి నివాసాలు ఉంచారు. 2018, 2023, తోపాటు పార్లమెంటు ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులులోనే ఓట్లు వేశారు. అంతేకాకుండా ఇటీవల మల్లన్న సాగర్ నిర్వాసితులకు ప్రత్యేకంగా పిన్ కోడ్, ప్రజ్ఞాపూర్ పోస్ట్ ఆఫీస్‌కు అనుసంధానం చేశారు. దీంతో పూర్తిస్థాయిలో మున్సిపల్ పరిధిలో విలీనం చేసే అవకాశం దీని ద్వారా స్పష్టమవుతుంది. సర్కారుకు సమాచారం అందజేత గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఈ విషయాన్ని ఇంకా తేల్చలేదు. 14 గ్రామాలు పూర్తిగా ముంపునకు గురయ్యాయి. తొగుట మండలం ఏటిగడ్డకిష్టాపూర్, పల్లెపహాడ్, బంజేరుపల్లి, లక్ష్మాపూర్, వేములఘాట్, కొండపాక మండలం సింగారం, ఎర్రవల్లి గ్రామాలను గజ్వేల్, ప్రజ్ఞాపూర్ పురపాలిక పరిధిలో సంగాపూర్, ముట్రాజ్పల్లి కాలనీల మధ్య దాదాపు 600 ఎకరాల్లో పునర్నిర్మించారు. 2020-21 నుంచి ముంపు గ్రామాల ప్రజలు ఇక్కడే నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం 20 మున్సిపల్ కౌన్సిల్ వార్డులు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రస్తుతం 20 వార్డులు ఉండగా ఇందులో నిర్వాసితుల కాలనీ విలీనం ఆదేశాలు వచ్చితే మరో 15 వరకు మున్సిపల్ వార్డులు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న 20 వార్డులో సైతం చాలా వరకు వార్డులు పొడవుగా ఉండటం వల్ల పరిపాలనపరంగా కౌన్సిల్ సభ్యులకు ఇబ్బందులు వస్తున్నాయి. ఇందులో సైతం మూడు నాలుగు వార్డులు పెరిగే అవకాశం ఉంది. మల్లన్న సాగర్ విలీనం అవుతే మొత్తం వార్డులు35 వరకు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. మొన్నటి వరకు గ్రామ పంచాయతీలను తాత్కాలిక కొనసాగించారు. ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలతో పాలన కొనసాగిస్తోంది. భౌగోళికంగా ఈ కాలనీలు గజ్వేల్ మండల రెవెన్యూ పరిధిలో ఉన్నాయి. ఇక్కడి నాయకులు, ప్రజలు మాత్రం తమ గ్రామపంచాయతీలను కొనసాగించాలని కోరుతున్నారు. ప్రస్తుతం గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 20 వార్డులు ఉన్నాయి. 55 వేల జనాభా ఉంది. దాదాపు 32 వేల ఓటర్లున్నారు. ముంపు గ్రామాలను కలిపితే దాదాపు మరో 15వార్డులు అదనంగా పెరిగి 35 వార్డులవుతాయి. రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉంది. ముంపు గ్రామాల జనాభా, ఓటర్ల సమాచారాన్ని ఇప్పటికే ప్రభుత్వం వద్ద సిద్ధంగా ఉంది.

వార్డులు ఇక్కడ పెరగాలి

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17,16,15,6,5,2. వార్డులు విస్తీర్ణంలో పెద్దగా ఉన్నాయి. ఇందులో మరో వార్డును ఏర్పాటు చేయాలని ఇప్పటికే వార్డు ప్రజలు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. సంగుపల్లిలో మరో వార్డు. మున్సిపల్ పరిధిలోని సంగుపల్లి గ్రామాన్ని ఒక వార్డును చెయ్యాలని డిమాండ్ చాలా వరకు ఉన్నది. రాజిరెడ్డిపల్లి గ్రామాన్ని కూడా యూనిట్గా ఒక వార్డును ఏర్పాటు చేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు. సంగాపూర్, ముత్రాజ్పల్లి వేరువేరుగా. వార్డులు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం సంగాపూర్ గ్రామస్తులు తమ వార్డు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తున్నారు. ప్రజ్ఞాపూర్‌లో సైతం గుండన్నపల్లి గ్రామం ఒక కిలోమీటర్ దూరంలో ఉందని ప్రత్యేకంగా వార్డు ఏర్పాటు చేయాలని అక్కడ ప్రజలు కోరుతున్నారు.


'కనువిప్పు' ద్వారా ప్రజల్లో చైతన్యం..



నవతెలంగాణ-ములుగు: బుధవారం రాత్రి గౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని నాచారం గ్రామంలో ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం నిర్వహించారు. ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులమని, రుణమాఫీ వస్తుందని కరెంట్ బిల్లు కట్టాలని, తదితర లింకులు పంపించి మోసం చేస్తారని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రవత్తంగా ఉండాలి. పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు, ఏం చేస్తున్నారు, ఎవరెవరితో తిరుగుతున్నారు, వారి ప్రవర్తనలో ఏమై నా మార్పులు ఉన్నాయా, ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్సల్స్ వస్తున్నాయా ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు ఉంటే ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని తెలిపారు. యువతి యువకులను గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అట్టి వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. పోలీస్ కళాబృందం కనువిప్పు అనే కార్యక్రమం ద్వారా మూఢనమ్మకాలపై, మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాలు గురించి, పేకాట ఆడుట వలన కుటుంబలో జరుగుతున్న పరిణామాలను, వరకట్నం వలన జరుగుతున్న సంఘటనలు గురించి, ఈవ ఎధ్య జరుగుతున్న ఆత్మహత్యలు గురించి, వృద్ధులైన తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలి, డ్రైవింగ్ లైసెన్స్, షీ టీమ్స్ జరుగుతున్న సైబర్ నేరాల గురించి పాటల ద్వారా, సిడిల ద్వారా కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, పాటల రూపంలో, నాటకం రూపంలో ప్రజలను చైతన్య పరిచారు.కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం





నవతెలంగాణ-ములుగు

బీఆర్ఎస్ పార్టీ మహిళ ఎమ్మెల్యేలపై అనుచిత వాక్యాలు చేశారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం ములుగు మండల కేంద్రం రాజీవ్ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. రేవంత్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి పై చేసిన తప్పుడు విమర్శలను ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారం అహంకారంతో రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని మడ్డి పడ్డారు. ఇద్దరు మహిళ ప్రజా ప్రతినిధులపై చేసిన వాక్యాలను వెనక్కి తీసుకొని రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జుబేర్ పాషా, వంటిమామిడి మార్కెట్ మాజీ చైర్మెన్ జాంగిర్ భాయ్, డీసీసీబీ వైస్ చైర్మెన్ నరేష్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, మండల సీనియర్ నాయకులు గంగిశెట్టి గణేష్ గుప్తా, బండ్ల గణేష్, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సుదర్శన్, కృష్ణ, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలైన సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిలపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మద్దూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశం, మహిళా అధ్యక్షురాలు పోగుల మమత, సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచులు సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, ఊట్ల రవీందర్ రెడ్డి, జీడి కంటి సుదర్శన్, అందే భూపతి, నాయకులు నల్ల బాల్ రెడ్డి, కనకరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీం తీర్పుపై న్యాయవాదుల సంబురాలు





నవతెలంగాణ-సిద్దిపేట

భారత అత్యున్నత న్యాయస్థానం, ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ పై అనుకూలంగా తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిద్దిపేటలో ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటజిల్లా కోర్టు ప్రాంగణంలో సంబరాలు చేసుకోన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు భూమిగారి మనోహర్, చింతమడక కనకయ్య, కర్రోల్ల రవిబాబు మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ వర్గీకరణ పోరాటం తర్వాత న్యాయమే, ధర్మమే గెలిచిందని, ఇప్పటి వరకు మాదిగలు విద్యా, ఉద్యోగ రంగాలలో పెద్ద ఎత్తున నష్టపోయారని, ఇన్నాళ్లకు న్యాయబద్ధంగా భారత రాజ్యాంగ న్యాయ సూత్రాల ప్రకారం సుప్రీం తీర్పు అత్యంత హర్షనీయమన్నారు. వర్గీకరణ పోరాటంలో జాతీయ వ్యాప్తంగా ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ఉన్న మాదిగ న్యాయవాదులు వారి సహాయ సహకారాలు ఎనలేనివని కొనియాడారు. అదేవిధంగా జాతీయస్థాయిలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా సుప్రీం తీర్పు కనుగుణంగా విద్య, ఉద్యోగ రంగాల్లో మాదిగలకి న్యాయం జరిగే విధంగా నోటిఫికేషన్లు అన్నింటితో కలుపుకొని భారత అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన వర్గీకరణ తీర్పును అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఇతర సీనియర్ న్యాయవాదులు, యాదగిరి, రాజు, సురేందర్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

ఎస్సీ సామాజిక వర్గాల సమన్యాయానికి భారత దేశ అత్యున్నత న్యాయస్థానం వర్గీకరణపై తీర్పు వెలువరించడం హర్షనీయమని మానకొండూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ గురువారం హర్షం వ్యక్తం చేశారు. వర్గీకరణ తీర్పును స్వాగతిస్తున్నానని, న్యాయస్థాన తీర్పును దేశంలోని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ చేసి ఆయా ఉప కులాలకు న్యాయం జరిగేల కృషి చేయాలని ఆరేపల్లి మోహన్ కోరారు. వర్గీకరణకు పోరాటం చేసిన ప్రజా సంఘాల నాయకులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో అసిస్టెంట్ కుక్ పోస్ట్ కాళీ ఉన్నట్లు ఇంచార్జ్ ఎంఈఓ ఉదయ భాస్కర్ రెడ్డి, గురువారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో తాత్కాలిక ప్రతిపాదకన పనిచేసేందుకు అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తు చేసుకునేవారు. స్థానిక మండలం మహిళలై ఉండి ఏడవ తరగతి వరకు చదివిన వారే ఉండాలని తెలిపారు. 360 మంది విద్యార్థులకు వంట చేసే స్వామర్థ్యం అనుభవం కలిగి ఉండాలని, ఈనెల రెండు నుంచి ఆరో తేదీ వరకు కేజీబీవీ పాఠశాలలో పాస్ ఫోటో సైజ్ ఫోటో, ఆధార్ కార్డు, అనుభవ పత్రము, జతపరిచి పాఠశాల ఎస్ఓ స్వప్నకు అందజేయాలని కోరారు. దరఖాస్తులు పరిశీలించిన అనంతరం ఇంటర్వ్యూ, డెమో, నిర్వహించి అభ్యర్థిని ఎంపిక చేశారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సంప్రదించవలసిన సెల్ నెంబర్ 9493972765

కాంగ్రెస్ పాలనలోనే ఏకకాలంలో రైతు రుణమాఫీ

డా.శ్రవణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక



గత సర్కార్ పదేళ్లుగా చేయని రైతు రుణమాఫీని కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారం రెండు విడతల్లో రుణమాఫీ చేస్తున్నదని, మూడో విడతలో భాగంగా ఆగస్టు 15 లోగా రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీని చేస్తున్నదని, ఇది కేవలం కాంగ్రెస్ సర్కార్ తోనే సాధ్యమైందని పీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు. దుబ్బాక నియోజకవర్గ రైతుల తరఫున సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కాల్వ నరేష్‌తో కలిసి పలువురు రైతులకు కొత్త లోన్ అప్రూవల్ పత్రాలను అందజేశారు. సొసైటీ పరిధిలోని రైతులకు మొదటి విడతలో 305 మంది రైతులకు గాను రూ.1,26,90,898 అలాగే రెండో విడతలో 109 మంది రైతులకు గాను రూ.82,97,901 రైతు రుణాలను మాఫీ చేశారని, సీఈవో ఎం.మోహన్ తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందె రాజిరెడ్డి, ఏలూరి కమలాకర్, చల్లా సంజీవరెడ్డి, నక్క బాల వెంకన్న, తునికి సురేష్, చంద్రం పలువురున్నారు

మొక్కలు నాటి సంరక్షించాలి..

నవతెలంగాణ-చేర్యాల



మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఎక్సైజ్ ఎస్ఐ సురేష్ అన్నారు. వన మహోత్సవం సందర్భంగా గురువారం చేర్యాల మండలం చిట్యాల గ్రామం లోని కిందిచెరువుకట్ట పైన గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈత మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లోకేష్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ బొడిగం మహిపాల్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, బస్వరాజు యాదయ్య, గౌడ సంఘం సభ్యులు ఆకుల కనకయ్య, జంపయ్య, సత్తయ్య శ్రీనివాస్, రమేష్, ఆగయ్య, నర్సింహులు, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలి

- తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ

నవతెలంగాణ-చేర్యాల



జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను గౌరవించాలని తెలంగాణ గేయ రచయిత డాక్టర్ అందెశ్రీ విద్యార్థులకు సూచించారు. చేర్యాల మండల పరిధిలోని నాగపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుచున్న విద్యార్థిని దాసరి అర్చన చరవాణిలో మీ దర్శన భాగ్యం కావాలని అందెశ్రీ ని కోరడంతో గురువారం పాఠశాలను అందెశ్రీ సందర్శించారు. ఈ సందర్భంగా అందెశ్రీ మాట్లాడుతూ చదువును మించిన సంపద ఈ సృష్టిలో లేదన్నారు. తనకు గల 12 రకాల గురువుల గూర్చి వివరించారు. కులమత బేధాలకు అతీతంగా ప్రకృతి దగ్గర జీవించాలని, తాను బడికంటూ పోలేదని, పలుకా బలపం పట్టలేదని, అక్షరాలు నేర్వలేదన్నారు. కాని లక్ష పదాలు హల్లులు అంటే ప్రకృతి ప్రత్యక్ష గురువు అని వాకులం ఆశీస్సులని అన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. అనంతరం అందెశ్రీని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎలికట్టె ఐలయ్య, ఉపాధ్యాయులు ఎస్. కృష్ణమూర్తి, టి. పద్మ, అందె విజయ్ కుమార్, టి. మనోజ్ కుమార్, జి. ప్రకాష్ రెడ్డి, సిహెచ్. యాదగిరి, కె. స్వర్ణకుమార్, జి. శ్రీధర్, ఫహీం సుల్తానా, ఎండి. ఉమర్, స్వామి, బి. మంజుల,విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండలంతోపాటు జనగామ జిల్లా బచ్చన్నపేట మండల పరిధిలోని గ్రామాలలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చేర్యాల ఎస్ఐ ఒడాటి దామోదర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన కొల్లూరి సంజీవ్ కుమార్ చేర్యాల మండలం పరిధిలోని వీరన్న పేట గ్రామ శివారులో గురువారం గంజాయి విక్రయిస్తున్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు అతన్ని అరెస్ట్ చేసి అతని నుంచి 175 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా గంజాయి విక్రయించిన, జూదం ఆడిన పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప

నవతెలంగాణ-చేర్యాల



బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప తెలిపారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని 1వ అంగన్వాడీ కేంద్రంలో 1, 2, 3, 6, 11వ అంగన్వాడీ సెంటర్ల ఆధ్వర్యంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ బిడ్డకు ఆరు నెలలు వచ్చే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలు మాత్రమే బిడ్డకు ఉత్తమమైన పోషకాహారాన్ని అందిస్తాయని తెలిపారు. సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ ప్రసవం కాగానే ముర్రుపాలు ఏ విధంగా ఎప్పుడు ఇవ్వాలనే దాని గూర్చి, తల్లి పాల వల్ల కలిగే లాభాల గూర్చి వివరించారు. ప్రతి నెల గర్భిణీ కచ్చితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకొని, ఐరన్ మాత్రలు రోజువారీగా వేసుకొని సమయానికి సరియైన ఆహారం తీసుకోవాలని ఏఎన్ఎం అమృత తెలిపారు. అనంతరం తల్లి బిడ్డకు పాలిచ్చే తీరు, బిడ్డను పట్టుకునే విధానాన్ని డెమో చేసి చూపించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు కలిసి ఏరియాలో ఉన్న బాలింత గృహాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వీరమణి, స్వరూప, రేణుక, శోభ, తాటి పాముల కృష్ణవేణి, ఆశా కార్యకర్తలు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పై అధికారపక్ష తీరుపై నిరసన

- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటం దగ్ధం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



శాసనసభలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పై అధికార పక్షం వ్యవహరించిన తీరుకు నిరసిస్తూ గురువారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్త చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మహిళ మాజీ మంత్రి అని చూడకుండా మాట్లాడడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత, మాజీ ఎంపీపీ లకావత్ మానస, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండి అన్వర్, కౌన్సిలర్లు బోజు రమాదేవి రవీందర్, పేరుక భాగ్యరెడ్డి, వాల్ల సుప్రజ నవీన్, అక్కన్నపేట మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన రిపోర్టర్‌కి మాజీ ఎమ్మెల్యే పరామర్శ


నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వార్త విలేఖరి వెంకట్ చారిని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పరామర్శించారు. గురువారం ప్రజ్ఞాపూర్‌లోని ఆయన ఇంటికి వచ్చి ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త సేకరణలో భాగంగా తిరిగి ఇంటికి ప్రయాణంలో ప్రమాదం జరగడం బాధాకరమన్నారు. ప్రతి రోజు వార్త సేకరణ కోసం విలేకరులు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. సమాజంలో జరిగే అన్యాయ, అక్రమాలను వెలికి తీసే మహోన్నతమైన వృత్తిలో ఉంటూ, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కలం సైనికులు జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. ఎక్కడెక్కడ గాయాలయ్యాయని వెంకట చారి అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని కోరారు. ఆయన వెంట నాయకులు గాడిపల్లి భాస్కర్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, ఏక్బాల్, తదితరులు ఉన్నారు.

సీఎం వ్యాఖ్యల పట్ల రాస్తారోకో


నవతెలంగాణ - సిద్దిపేట



అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేల పట్ల సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం హౌసింగ్ బోర్డ్ కమాన్ వద్ద రాస్తారోక్ చేసినట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, విద్యార్థి, యువజన విభాగం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం అసెంబ్లీ సాక్షిగా అలా వాక్యానించడం సరికాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్పీకర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

సబ్బుబిళ్ళపై బాలగంగాధర్ తిలక్ చిత్రం..

నవతెలంగాణ-గజ్వేల్



గొప్ప సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, లోకమాన్య బాలగంగాధర్ తిలక్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద అద్భుతంగా చిత్రించి గురువారం గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వరాజ్యం నా జన్మదిన హక్కు అనే నినాదంతో ప్రతి భారతీయుడిలో స్వతంత్ర కాంక్షను రగిలించారు. జాతీయ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించి, బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ అన్నారు. ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు.

హరికిషన్ సింగ్ సుర్జీత్‌కు ఘన నివాళ్లు..

నవతెలంగాణ-కొండపాక

చిన్న వయస్సులో బ్రిటిష్ పాలనకు వ్యతిరేఖంగా పోరాటం చేసి, లాఠీల దెబ్బలు, బుల్లెట్ల మోతల మధ్య బ్రిటిష్ జెండాను తొలిగించి జాతీయ జెండాను ఎగరేసిన ధీరుడు హరికిషన్ సింగ్ సుర్జీత్ 16వ వర్ధంతి సందర్భంగా వెలికట్ట గ్రామం అంబేద్కర్ విగ్రహం ముందు ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ కమ్యూనిస్ట్ నవరత్నాలలో ఒకరు సీపీఐ(ఎం) అఖిల భారత కార్యదర్శిగా తన సామాన్య జీవితన్ని ప్రజలకు అంకితం చేసిన మంచి కమ్యూనిస్ట్ అమరజీవి కామ్రేడ్ హరికిషన్ సింగ్ సూర్జిత్ అన్నారు. సిపిఐ(ఎం) అగ్రనాయకులు కామ్రేడ్ హరికిషన్‌సింగ్ సూర్జిత్ పార్టీని ఏర్పాటు చేయటంలో ఒకరన్నారు. హరికిషన్ సింగ్ సూర్జిత్ ఏడున్నర దశాబ్దాల రాజకీయ జీవితం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలతోప్రారంభమైందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ, అఖిల భారత కిసాన్ సభలకు జాతీయ నాయకునిగా గుర్తింపు పొందటానికి ముందు పంజాబ్‌లో కమ్యూనిస్టుపార్టీ, కిసాన్‌సభల నిర్మాణంలో ప్రధానపాత్ర పోషించారు. భగత్‌సింగ్ అమరత్వంతో ఉత్తేజం పొంది సూర్జిత్ తన విప్లవ రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1932 మార్చిలో 16 ఏళ్ల వయస్సులో హెూషియార్‌పూర్ జిల్లాకోర్టుపై మూడురంగుల జండాను ఎగురవేశారు. ఆయనను అరెస్టుచేసి బాలనేరస్తులను సంస్కరించే స్కూలుకు పంపించారు. జైలు నుంచి విడుదలైన తర్వాత పంజాబ్‌లో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించటానికి పూనుకున్న మొదటితరం నాయకులతో ఆయనకు సంబంధాలు వచ్చాయి. 1934లో ఆయన కమ్యూనిస్టుపార్టీలో చేరారు. 1935లో కాంగ్రెస్ సోషలిస్టుపార్టీలో సభ్యునిగా చేరారు. 1938లో పంజాబ్ రాష్ట్ర కిసాన్‌సభ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. స్వాతంత్ర్యానికి ముందు ఎనిమిది ఏళ్లతో కలుపుకొని పదేళ్ల జైలుశిక్ష అనుభవించారు. ఎనిమిది ఏళ్ల అజ్ఞాతవాస జీవితం గడిపారు. 1964లో పార్టీలో చీలిక వచ్చేవరకు ఆయన పార్టీ నాయకత్వంలో కొనసాగారు. రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాడి, భారత కమ్యూనిస్టుపార్టీ(మార్కిస్టు)ను ఏర్పాటు చేసిన ముఖ్యనాయకులలో ఆయన కూడా ఉన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం, రైతాంగ ఉద్యమాన్ని అభివృద్ధి చేయటంలో ఆయనకున్న అనుభవంతో కమ్యూనిస్టు ఉద్యమంలో ఎక్కడ అతివాద పెడపోకడలు వ్యక్తమైనా వాటికి వ్యతిరేకంగా అఖిల భారత కిసాన్ సభకు దీర్ఘకాలం పాటు అధ్యక్షునిగానూ, కార్యదర్శిగానూ బాధ్యతలు నిర్వర్తించాడు. ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొమురవెల్లి కనకయ్య, తాటోజు రవీంద్ర చారి, సీఐటీయూ మండల నాయకులు బర్మ కొమురయ్య, సీపీఐ(ఎం) వెలికట్ట గ్రామ శాఖ సభ్యులు అమ్ముల పరుశరాములు, బాలయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- సిద్దిపేట అర్బన్





స్వాతంత్ర్య సమరయోధుడు కార్మిక కర్షక ఉద్యమ నిర్మాత సీపీఐ(ఎం) పార్టీ అఖిలభారత మాజీ కార్యదర్శి కామ్రేడ్ హరికిషన్ సింగ్ సూర్జిత్ ఆశయాలను ఉనికిపుచ్చుకొని రాబోయే కాలంలో మరిన్ని కార్మిక కర్షక మైత్రితో పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామిని గోపాల్ స్వామి అన్నారు. గురువారం హరికిషన్ సింగ్ 16 వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం 12 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ పాలన వ్యతిరేకంగా పోరాటం చేసి లాటీల దెబ్బలు, బుల్లెట్ల మోతల మధ్య బ్రిటిష్ జెండాను తొలగించి జాతీయ జెండాను మొట్టమొదటి ఎగరవేసిన ధీరుడు హరికిషన్ సింగ్ సూర్జిత్‌ని అన్నారు. అలాంటి మహనీయుడు సామాన్య జీవితంలో నుంచి పూర్తిస్థాయిలో ప్రజా జీవితానికి అంకితమై అట్టడుగు ప్రజానీకానికి నిరంతర సేవకుడిగా ఉంటూ సీపీఐ(ఎం) పార్టీ ఎదుగుదలకు ఎంతగానో కృషి చేశారని జాతీయ కార్యదర్శిగా పొలిట్ బ్యూరో సభ్యులుగా కొనసాగారని తెలిపారు. 1934 ఆయన కమ్యూనిస్టుల చేరి 1938లోనే పంజాబ్ రాష్ట్ర కిషన్ సభ కార్యదర్శి 1954లో కేంద్ర కమిటీ కెనికారు 1964లో కమ్యూనిస్టు పార్టీ చీలకలో సీపీఐ(ఎం) పార్టీ తరఫున నిలబడ్డారు. జాతీయ కార్యదర్శి కూడా పని చేశారని వారన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో అనేక ఆటుపోట్లకు వేయాప్రాయాలకు వచ్చి ఎక్కువ సమయం జైలు జీవితం గడిపిన వారిలో హరికిషన్ సింగ్ సూర్జిత్ గారే అని అన్నారు. అలాంటి మహనీయుని యొక్క త్యాగాలు వృధా కావని నేటితరం వారి స్మృతితో రాబోయే కాలంలో కార్మిక, కర్షక పోరాటాల నిర్మించి దోపిడీ అంతమయ్యే వరకు ఉద్యమిస్తామని శపతం పూనారు. ఈ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, జాలీగపు శిరీష, నాయకులు వంగ రవీందర్ రెడ్డి తాడిశెట్టి అంజనేయులు చంద్రకళ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాల నిరీక్షణ ఫలించిన వేళ

- ఎస్సీ వర్గీకరణపై సుప్రీం చారిత్రాత్మకమైన తీర్పు
- సంబురాల్లో ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల నాయకులు

నవతెలంగాణ-బెజ్జంకి

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. ఎస్టీ, ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం రాష్ట్రాలదేనని తేల్చి చెప్పింది. ఏడుగురు సభ్యుల ధర్మాసనంలో తీర్పును వ్యతిరేకించినవారు జస్టిస్ బేలా త్రివేది. ఉప వర్గీకరణ సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు త్రివేది. విద్య, ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు అవసరమని ధర్మాసనం అభిప్రాయపడింది. దీంతో 6:1 మెజార్టీతో ఎస్సీ వర్గీకరణకు సీజేఐ చంద్రచూడ్ ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2004లో రాష్ట్ర ప్రభుత్వాలు కులాల ఉప వర్గీకరణ చేయవద్దని ఇచ్చిన తీర్పును పక్కకు పెట్టి , వర్గీకరణపై రాష్ట్రాలకు అధికారం ఉంటుందని సీజేఐ చంద్రచూడ్ ధర్మాసనం స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం లభించింది. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ వర్గీకరణ ఆవశ్యకత అవసరమని, ఎస్సీలు చాలా వెనుకబడిన వర్గాలుగా ఉన్నట్లు ఆధారాలున్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణపై వెలువరించిన చారిత్రాత్మక తీర్పుపై మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి టపాసులు కాల్చి సంబురాలు నిర్వహించారు.

సీఎం రేవంత్ రెడ్డి తోడ్పాటు ఆనందనీయం



ముక్కీస రత్నాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు.

దశాబ్దాలుగా అన్యాయానికి గురవుతున్న దళితులకు న్యాయం జరగాలని దేశ అత్యున్నత సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణపై చారిత్రాత్మకమైన వెలువరించడం ఆనందనీయం. బడుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెట్టింది పేరుగా నిలిచిపోయింది. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాయశక్తుల తోడ్పాటు అందించటం ఆనందనీయం. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో వర్గీకరణపై తీర్పు రావడం హర్షనీయం. వర్గీకరణ సాధనకు పోరాటం చేసిన ప్రజా సంఘాల నాయకులకు అభినందలు.

ఎన్నో ఏండ్లా పోరాటం పలించింది



కనగండ్ల కవిత,మాజీ జెడ్పీటీసీ,బెజ్జంకి.

దళతులు ఎన్నో ఎండ్లుగా వర్గీకరణపై చేస్తున్న పోరాటం పలించింది. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా దేశ అత్యున్నత న్యాయ స్థానం తీర్పును వెలువరించడం హర్షనీయం. న్యాయ స్థానం సూచనను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపాలి. వర్గీకరణ సాధనకు పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల నాయకులకు కృతజ్ఞతలు.

బీజేపీ చొరవతోనే..



కొలిపాక రాజు,బీజేపీ మండలాధ్యక్షుడు,బెజ్జంకి.

ఎస్సీ వర్గీకరణపై దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పును స్వాగతిస్తున్నాం. అత్యున్నత న్యాయస్థానం తీర్పు న్యాయమైంది. ఎన్నో ఏళ్లుగా వర్గీకరణకు చేస్తున్న న్యాయమైన పోరాటం పలించింది. బీజేపీ పార్టీ చొరవవల్లే వర్గీకరణపై న్యాయమైన తీర్పు న్యాయస్థానం వెలువరించింది. వర్గీకరణపై రాష్ట్రాలు బాధ్యతగా వ్యవహరించాలి.

వర్గీకరణ అమలుపై ప్రభుత్వం చొరవచూపాలి



ఎన్నో ఎండ్లుగా నిరీక్షిస్తున్న దళితులకు న్యాయం జరిగేల దేశ అత్యున్నత సుప్రీం కోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పును వెలువరించడం ఆనందనీయం. సుప్రీం కోర్టు తీర్పును దేశంలోని అయా రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రత్యేక చొరవచూపి అమలు చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో దళితులు అన్ని రంగాల్లో అన్యాయానికి గురయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు వర్గీకరణ తీర్పును తక్షణమే అమలు చేసేల చొరవచూపి న్యాయం చేయాలి. వర్గీకరణ సాధనకు ఎన్నో ఎండ్లుగా పోరాటం చేసిన నాయకులకు అభినందనలు.

బోనగిరి కొత్త రాజ్ కుమార్,అంబేద్కర్ యువజన సంఘాధ్యక్షుడు

ఎస్సీ వర్గీకరణ తీర్పు చారిత్రాత్మకం



ఎన్నో ఎండ్లుగా ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల చేస్తున్న పోరాటాలకు పలితం లభించింది. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పును వెలువరించడం చారిత్రాత్మకం. వర్గీకరణ సాధనకు పోరాటం చేసిన నాయకులకు కృతజ్ఞతలు.

బోయిని ప్రశాంత్,కాంగ్రెస్ యువజన నాయకుడు,గుగ్గిల్ల.

సుప్రీం కోర్టు తీర్పు న్యాయమైనది



దశాబ్దాలుగా ఎస్సీ ఉప కులాల అన్యాయానికి గురవుతున్నాయి. అన్యాయాన్ని గుర్తించిన దేశ అత్యున్నత సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణపై తీర్పు వెలువరించడం చాల సంతోషకరం. ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజా సంఘాల,అయా ఉప కులాల నాయకులకు కృతజ్ఞతలు.

జనాగం శంకర్,ఎమ్మార్పీఎస్ నాయకులు,బెజ్జంకి.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రేవంత్‌రెడ్డి ఫోటో ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ- సిద్దిపేట అర్బన్




సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఫోటోను ప్రదర్శించి ప్రోటోకాల్ పాటించేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని కాంగ్రెస్ నేత గడ్డం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి శ్రీనివాస్ రెడ్డి విన్నవించారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను నిర్మించి, మన ప్రజాప్రతినిధుల సౌలభ్యాన్ని, సామర్థ్యాన్ని పెంపొందించిందని, రోడ్లు, భవనాల శాఖ ద్వారా ఈ కార్యాలయాల నిర్మాణం జరిగిందని, ఎమ్మెల్యేలు, వారి నియోజకవర్గాల మధ్య మెరుగైన పరస్పర చర్యను సులభతరం చేయడం, స్థానిక సమస్యల పరిష్కారానికి, సమర్థవంతమైన పరిపాలనకు వీలు కల్పిస్తుందన్నారు. ప్రోటోకాల్ ప్రకారం, ప్రతి రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఫోటోను ప్రదర్శించడం తప్పనిసరి అని, ఈ అంశాన్ని భారత సర్వోన్నత న్యాయస్థానం బలపరిచిందని తెలిపారు. ఇంత స్పష్టమైన ఆదేశం ఉన్నప్పటికీ సిద్దిపేట నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రోటోకాల్‌ను పాటించడం లేదని, ప్రస్తుతం, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఫోటో, సిద్దిపేట నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, లోపల ప్రవేశ ద్వారం వద్ద ప్రదర్శించారని, ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఫోటో లేదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రోటోకాల్ దృష్ట్యా, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం ఫోటోను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించాలని తెలిపారు.

నెలల తరబడి తిరిగినా రైతుకు పట్టా ఇవ్వరా ?

- కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్ష
- ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



భూ నిర్వాసితులకు ఇళ్ల స్థలాల కోసం తన నాలుగు ఎకరాల భూమిని తీసుకొని భూమి ఇచ్చినందుకు వాటికి పట్టాలు ఇవ్వాలని ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ముత్రాజ్పల్లిలో గుండెపోటుతో మృతి చెందిన రైతు పోచయ్య కుటుంబాన్ని పరామర్శించారు. గత ప్రభుత్వంలో భూములు తీసుకున్నప్పటికీ అధికారం కోల్పోయి ఇవ్వలేకపోయిందని ప్రస్తుతం అధికారం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుకు భూమి ఇచ్చిన తర్వాత రెవెన్యూ అధికారులు పట్టాలు ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం చేశారని ప్రశ్నించారు. ప్రభుత్వం, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం మూలంగా రైతు నిండు ప్రాణం పోయిందని ఆవేదన చెందారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతుందని, తామే అధికారంలోకి వస్తే రైతు పోచయ్యకు పట్టా రూపంలో అందజేసే వాళ్లమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కుటుంబాలను పట్టించుకోకపోవడంతో పాటు ఇప్పటికీ అనేక కుటుంబాలు రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. పోచయ్య కుటుంబాన్ని ఆదుకునే వరకు తాము అండగా ఉంటామని అన్నారు. ఇంకా మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు శ్యామల, మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమాకు నమోదు చేసుకోవాలి

- ములుగు ఏఈఓ పృథ్వి రాజ్

నవతెలంగాణ-ములుగు



ములుగు క్లస్టర్ రైతు వేదిక పరిధిలోని గ్రామాలు ములుగు, నాగిరెడ్డిపల్లి, లక్ష్మక్కపల్లి, అడవి మసీద్, నర్సంపల్లి, కొట్యాల, అలీనగర్, బైలంపుర్, తనేధర్పల్లీ, మామిడియాల్, గ్రామాల రైతులు జూన్ 28లోగా పట్టా పాసు పుస్తకాలు పొంది అర్హులైన 18 నుంచి 59 ఏళ్లలోపు గల రైతులు ఆగస్టు 5వ తేదీలోపు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని , రైతులు దరఖాస్తుతో పాటు పట్టాదారు పాసుపుస్తకాల జీరాక్స్, రైతు ఆధార్ కార్డు జీరాక్స్, నామిని ఆధార్ కార్డు జీరాక్స్ ఇవ్వగలరని ములుగు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి పృథ్వీరాజ్ తెలిపారు.

కాంగ్రెస్ పాలనలోనే ఏకకాలంలో రైతు రుణమాఫీ

- డా.శ్రవణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక



గత సర్కార్ పదేళ్లుగా చేయని రైతు రుణమాఫీని కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారం రెండు విడతల్లో రుణమాఫీ చేస్తున్నదని, మూడో విడతలో భాగంగా ఆగస్టు 15 లోగా రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీని చేస్తున్నదని, ఇది కేవలం కాంగ్రెస్ సర్కార్ తోనే సాధ్యమైందని పీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు. దుబ్బాక నియోజకవర్గ రైతుల తరఫున సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కాల్వ నరేష్‌తో కలిసి పలువురు రైతులకు కొత్త లోన్ అప్రూవల్ పత్రాలను అందజేశారు. సొసైటీ పరిధిలోని రైతులకు మొదటి విడతలో 305 మంది రైతులకు గాను రూ.1,26,90,898 అలాగే రెండో విడతలో 109 మంది రైతులకు గాను రూ.82,97,901 రైతు రుణాలను మాఫీ చేశారని, సీఈవో ఎం.మోహన్ తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందె రాజిరెడ్డి, ఏలూరి కమలాకర్, చల్లా సంజీవరెడ్డి, నక్క బాల వెంకన్న, తునికి సురేష్, చంద్రం పలువురున్నారు.

కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి ఆశయ స్ఫూర్తితో పోరాడాలి

నవతెలంగాణ-చేర్యాల



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నేవానికి భూమి కావాలని సాగిన పోరులో అగ్రభాగాన నిలిచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి ఆశయ స్ఫూర్తితో పోరాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. కాచం కృష్ణమూర్తి 18వ వర్ధంతి సందర్భంగా గురువారం చేర్యాల మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులుగా పేద ప్రజలు, వ్యవసాయ కూలీల కోసం కూలి పెంచాలని భూమి పంచాలని, ప్రతి వ్యవసాయ కూలీకి కూడు, నీడ, గుడ్డ, విద్యా వైద్యం అందుబాటులో ఉండాలని, నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని పోరాటం చేసిన మహా నాయకుడు కృష్ణ మూర్తి అని అన్నారు. నాటి పోరాటాల నుంచి నేటితరం పోరాటాలను మిళితం చేసుకొని దున్నేవాడికే భూమి కావాలని మిగులు సీలింగు భూములు పంచే విధంగా, కౌలుదారులకు రక్షిత కౌలుదారు చట్టం, ఇనాం భూములలో పూర్తి హక్కులు కలిగే విధంగా అనేక పోరాటాలు నిర్వహించి చట్టాలను సాధించి పోరాటాల్లో అగ్రభాగాన నిలిచిన పోరాట యోధుడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి అని అన్నారు. పేదలకు భూమిపై హక్కులు కలిగి ఉన్నాయంటే కృష్ణమూర్తి లాంటి పోరాటయోధుల పోరాట ఫలమేనని తెలిపారు. దేశంలో సమ సమాజ నిర్మాణం కోసం తన జీవితాన్ని పోరాటాలకు ప్రజలకు అంకితం చేసిన మహా యోధుడు కృష్ణమూర్తి స్ఫూర్తిని పుణికి పుచ్చుకొని మన పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్పొరేట్, ప్రయివేటీకరణ విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి బోయిని మల్లేశం, రాళ్ల బండి నాగరాజు, పోలోజు శ్రీహరి, దర్శనం రమేష్, తాడూరి నర్సింహులు, కొంగరి కృష్ణమూర్తి, యాడారం బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు

- మున్సిపల్ కమిషనర్ కే.రమేష్



నవ తెలంగాణ - దుబ్బాక

విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్ హెచ్చరించారు. ప్రతీ వార్డులో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఆయా వార్డు ఆఫీసర్లు చొరవ చూపాలన్నారు. గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. పురపాలికలోని 20 వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి వార్డు ఆఫీసర్లు కృషి చేయాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డులను శుభ్రం చేయించే బాధ్యత వార్డు ఆఫీసర్లదేనని తేల్చి చెప్పారు. అలసత్వం వహించిన ఉద్యోగులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో 15 మంది వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వేద పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు



నవతెలంగాణ - కొండపాక

ఒకటి కొండపాకలోని వేద ఇంటర్నేషనల్ పాఠశాలలో గురువారం ఆషాడ మాస ఉత్సవాల సందర్భంగా బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల దశ నుంచే విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలు అలవర్చడం కోసం విద్యార్థులచే బోనాల పండుగను నిర్వహించారు. పిల్లలకు ఆటా పాటలతో పాటుతో పండుగలు వాటి విలువల పట్ల అవగాహన కల్పించడం రేపటి భావితరాలకు సాంస్కృతి సాంప్రదాయాలను అందించిన వారమవుతామని పాఠశాల నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొని మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించే కార్యక్రమంలో డప్పు దరువులు, శివసత్తుల పూనకాలు, విద్యార్థుల కేరింతల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారన్నారు. అనంతరం విద్యార్థులు బోనాల విశిష్టత పై , రాష్ట్ర సాంస్కృతి , సాంప్రదాయాల పై నృత్యాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్స్, మగ్గం కిట్టులు అందజేత



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మహిళ సమైక్య ఆధ్వర్యంలో చేపట్టిన ఉన్నతి శిక్షణలో భాగంగా మగ్గం వర్క్‌లో యూనియన్ ఆర్ఎస్ఈటీఐలో శిక్షణ పొందిన వారికి గురువారం డైరెక్టర్ దూలం రాజలింగం గౌడ్ మగ్గం కిట్టు సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ మండల సమాఖ్య కార్యాలయంలో గత నెలలో ఆర్ఎస్ఈటీఐ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం చేపట్టమన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్‌తో పాటు మగ్గం కిట్లను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ బి.హరిబాబు, హుస్నాబాద్ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఏపీఎం జి. శ్రీనివాస్ గౌడ్, ఏపీవో పద్మ, ఈ డబ్ల్యూ ఆర్‌సి రేణుక, సీసీలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

- కౌన్సిలర్ శ్రీజ



నవ తెలంగాణ -దుబ్బాక

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టామని వార్డు కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్ తెలిపారు. గురువారం దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట 11వ వార్డులో ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా పలు కాలనీల్లో దోమల వృద్ధిని అరికట్టే యాంటీ లార్వా ఆయిల్ పిచికారి చేయించామన్నారు. వారు మాట్లాడుతూ వార్డు ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ప్రజలు తమ ఇళ్లలో చెత్తను మురికి కాలువలు, అరుబయట ప్రదేశాల్లో పడవేయొద్దని కోరారు. నివాస స్థలాలు, చుట్టు పక్కల ప్రాంతాల్లో నీటిని నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- వాతావరణం ఆహ్లాదకరంగా ఉండాలంటే మొక్క నాటాలి
- గజ్వేల్ సీఐ బి.సైదా



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్


పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహదపడతాయని సీఐ బి. సైదా అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీఐ బి. సైదా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వన మహోత్సవంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహద పడతాయన్నారు. నాటిన మొక్కలే రేపటి వృక్షాలుగా మారి సమాజానికి మేలు కలిగే విధంగా చేస్తాయన్నారు. చెట్లు అమ్మ వంటివి అని చెట్లను ప్రతి ఒక్కరు పరిరక్షించాలన్నారు. పర్యావరణంలో వేడి తగ్గి వర్షాలు కురావలంటే మొక్కలే ప్రధానమన్నారు. పర్యావరణం ప్రస్తుతం కాలుష్యంగా మారుతుందని, ఆక్సిజన్ ఎక్కువగా ఉత్పత్తి కావాలంటే ప్రతి ఒక్కరు నాలుగు ఒక్కరు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శంకర్, యాదగిరి రెడ్డి, ఏఎస్ఐ పాండరి, పీసీ స్వామి గౌడ్, అమర్, భవాని ,స్వాతి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది ఆడబిడ్డలను నిందించే సంస్కృతి కాదు

నవ తెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ ఆడబిడ్డలను కించపరిచే విమర్శించేలా మాట్లాడే సంస్కృతి కాంగ్రెస్‌కు లేదని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. గురువారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ నిండు సభలో అసెంబ్లీలో రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడుతున్న సమయంలో ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అవమానకరంగా మాట్లాడుతూ, సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు చేస్తున్నారని అన్నారు. ఆడబిడ్డలను అవమానించే నీచమైన సంస్కృతి కేవలం బిఆర్ఎస్‌కు మాత్రమే ఉందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అక్కలు అని సంబోధిస్తూ మర్యాదగా మాట్లాడితే దాన్ని తప్పుదోవ పట్టించేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుట్రలు పన్నారని అన్నారు. సిద్దిపేట మున్సిపల్ మహిళా కమిషనర్‌ను అవమానించిన సంస్కృతి మీది కాదా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో చీల్చి చెండాడుతామని తొడలు కొట్టిన కేసీఆర్ ఏమయ్యాడని ఎద్దేవా చేశారు. సిద్దిపేటలో ఏం మొహం పెట్టుకొని ధర్నా, నిరసన చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదారి మధు, గయాజుద్దీన్, సందీప్ యాదవ్, అజ్మత్, రషాద్, నవీన్, తదితరాలు పాల్గొన్నారు.

సీతక్కను కౌశిక్ రెడ్డి హేళన చేసినప్పుడు ఎందుకు అడ్డుకోలేదు




నవతెలంగాణ - సిద్దిపేట

గిరిజన మహిళ మంత్రి సీతక్కను కౌశిక్ రెడ్డి హేళన చేసినప్పుడు ఎందుకు అడ్డుకోలే దని కాంగ్రెస్ నాయకు లు కిరణ్ కుమార్ రావు సబితా ఇంద్రారె డ్డిని ప్రశ్నించారు. గురువారం ఆయన మాట్లాడుతూ కేటీఆర్ ఆడవాళ్ళని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నారని అన్నారు. ఏ శు భకార్యం జరిగినా సబితా ఇంద్రారెడ్డినిఆడపడుచు లాగా ఆదరించిన కాంగ్రెస్ పార్టీని కాదని, కాంగ్రెస్‌ను మోసం చేసి టీఆర్ఎస్ లోకి వెళ్ళిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అభ్యంతరకర మాటలు ఏమి మాట్లాడలేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మహిళా మంత్రులు ఉన్నారని, కేటీఆర్, హరీశ్‌రావు మంత్రులుగా ఉన్నప్పుడు ఏ మహిళకు మంత్రి పోస్ట్ ఇచ్చారని ప్రశ్నించారు. అసెంబ్లీకి వచ్చి రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు.

బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలి

- అంగన్వాడీ టీచర్ దేవలత



నవతెలంగాణ- వెల్దుర్తి

బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని అంగన్వాడీ టీచర్ దేవలత అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసీడీఎస్ రామాయంపేట ప్రాజెక్టు అధికారుల ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో సేరిల గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి ఆదేశానుసారం నిర్వహించినట్లు అంగన్వాడీ టీచర్ దేవలత తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీ, బాలింతలకు తల్లిపాల విశిష్టత గురించి తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని సూచించారు. ముర్రుపాలలో రోగనిరోధక శక్తి ఉంటుందన్నారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలనే తాగించాలన్నారు. ఏడు నెలల నుంచి రెండేళ్ల వరకు అదనపు ఆహారంతో పాటు తల్లిపాలను తాగించాలి అన్నారు. చిన్నారులకు బరువు, ఎత్తు కొలతలు తీశామన్నారు. వయసుకు తగ్గ బరువు, ఎత్తు కలిగి ఉండాలని సూచించారు. బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు సలహాలు, సూచనలు చేశానన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు చిన్నారులు ఉన్నారు.

డ్రగ్స్‌కి యువత దూరంగా ఉండాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

డ్రగ్స్ ఆరోగ్యానికి హానికరం అని.. యువత వాటికి దూరంగా ఉండాలని హెూప్ న్యూరో డాక్టర్ కృష్ణమూర్తి అన్నారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన కరపత్రాన్ని హెూప్ న్యూరో అధినేత డాక్టర్ కృష్ణమూర్తి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువత మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలన్నారు. గంజాయి మాదకద్రవ్యాలు నిర్మూలించడం కోసం యువతను చైతన్య పరచాలన్నారు. ఈ ప్రయత్నంలో డీవైఎఫ్ఐ యువజన సంఘం చేస్తున్న కృషి అభినంద నీయమన్నారు. డ్రగ్స్ ముఠాలు విద్యార్థులను, యువతను టార్గెట్ చేసి బలి చేస్తున్నారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తుల పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మాదకద్ర వ్యాలు అందకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్యం, పవన్, బసవరాజ్, శ్రీకాంత్, రవి, డివైఎఫ్ఐ నాయకులు శివ పాల్గొన్నారు.

మాదిగ అమరుల త్యాగ ఫలితమే సుప్రీంకోర్టు తీర్పు

నవతెలంగాణ - తూప్రాన్

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారమిచ్చిన సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. గత 30 ఏళ్లుగా ఎస్సీలలో ఉన్నటువంటి ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ధర్నాలు రాస్తారోకలు అనేకమంది జైలుకు వెళ్లి, అనేక ఇబ్బందులు ఎదుర్కొని అమరులయ్యారని దండోరా జెండాను చేతపట్టి అనేక ఉద్యమాలను విజయవంతం చేయడంలో మాదిగలు నిర్వీర్యంగా పనిచేశారు. పోరాట ఫలితమే ఈరోజు సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మస్థానం ఇచ్చిన తీర్పు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ న్యాయమైనదని ఎస్సీ ఎస్టీ ఉపకులాలకు విద్య, ఉద్యోగ రంగాలలో అన్యాయం జరుగుతుందని వీరికి ఏబిసిడీ వర్గీకరణ ద్వారానే న్యాయం జరుగుతుందని, ఈరోజు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రతక ఘటం అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గుడ్డి కృష్ణ, జిల్లా నాయకులు బాలసాయి హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి చీమల బిక్షపతి, మండల నాయకులు ఎర్రోల స్వామి, ముక్క యాదగిరి, ఎర్ర నర్సింలు, బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు ఆదేశం ఎమ్మార్పీఎస్ విజయం
-ప్రొఫెసర్ ఖాసీం

నవతెలంగాణ- గజ్వేల్

ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటం ద్వారా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఆదేశించడం ఇది ప్రజల, ఎమ్మార్పీఎస్ విజయమని ప్రొఫెసర్ ఖాసిం అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చేపట్టిన ఉద్యమం కు ప్రజలు వెన్నంటూ నిలిచారని దీంతో ఈ విజయం సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. సుప్రీం కోర్ట్ ఆదేశాలు 59 ఉపకులాలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పొందుపర్చిన ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు, మాదిగ మాదిగ ఉప కులాలు అందుకోవడంలో నష్టపోయారని ఆవేదన చెందారు. ముప్పై ఏళ్ల నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ ఎస్సీ వర్గీకరణపై పోరాటం చేస్తున్న ఈ ఎస్సీ వర్గీకరణ అంశంపైన కేంద్ర ప్రభుత్వం మద్దతు తెలపడంతోనే సుప్రీంకోర్టులో వర్గీకరణపై సానుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. ఇందుకు మాదిగ, మాదిగ ఉపకులాల తరుపున మందకృష్ణ మాదిగకు, ఎస్సీ వర్గీకరణ అంశం తన భుజాలపైన వేసుకొని మందకృష్ణకు మద్దతుగా నిలిచిన వారికి రుణపడి వుంటుందని ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం అన్నారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల



సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మైసరాములు, పొన్నాల కుమార్, కృష్ణ, ఎంఈఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు ఉప్పరిపల్లి నాగభూషణం, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మని మహేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు, రాజు,తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వ్యతిరేకిస్తూ నిరసన

నవతెలంగాణ - సిద్దిపేట

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందుకు, వ్యతిరేకిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్నట్లు మాల మహానాడు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జంజీరపు ఎల్లేష్ అన్నారు. గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 341 ఆర్టికల్ తుంగలో తొక్కడమని, దీన్ని సవాలు చేస్తూ 9 మంది జడ్జిల బెంచ్‌కి తీసుకు వెళ్లాలని, అలాగే అసెంబ్లీలో ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యుత్సాహంగా ఆర్డినెన్స్ తెచ్చి, ఇప్పటి నుంచి ఉద్యోగాల అవకాశాలు ఇస్తామనడం విడ్డూరమని అన్నారు. మాలలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించినందుకు వ్యతిరేకంగా మాట్లాడడం శోచనీయమని, ఆగస్టు 8, 9, 10 తేదీల్లో జంతర్ మంతర్ వద్ద హలో మాల ఛలో ఢిల్లీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. పెద్ద ఎత్తున మాలలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మల విజయ్, పాకనాటి రాజు, మేడిపల్లి ఎల్లేష్, బొమ్మల అజయ్, సంపత్ కుమార్, ప్రవీణ్, బిట్ల పరశురాములు, సందీప్, నవీన్, వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

సంబరాలు చేసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ - సిద్దిపేట

ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో గురువారం ఎమ్మార్పీఎస్, మాదిగ కుల పెద్దల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. పట్టణంలోని







అంబేద్కర్ నగర్ నుంచి ర్యాలీగా వెళ్లి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెర్క పరశురామ్ మాదిగ, నాయకులు మల్లిగారి యాదగిరి, లింగంపల్లి శ్రీనివాస్, జేరిపోతుల లక్ష్మణ్, స్వామ్రాట్ ప్రకాష్, పొడిశెట్టి భూమయ్య, పెర్క పోచయ్య, బయ్యారం ఇస్తారు, గడ్డం రవి, పుట్ల యాదగిరి, జవన్న ప్రసాద్, పొన్నాల శివకుమార్, పెరిక బాబు, నరేష్, నర్సింలు, పుట్ల యేసు, ధర్మనందు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-చేర్యాల

అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రా రెడ్డి సునీత లక్ష్మారెడ్డిని ఏ ముఖం పెట్టుకొని వచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అనడాన్ని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేసి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో సమాన అక్కు కలిగి ఉన్నప్పటికీ మహిళలు అని చూడకుండా ఏ ముఖము పెట్టుకొని వచ్చారని వ్యక్తిగత విషయాలను మాట్లాడుతూ సీఎం స్థాయిలో ఉండి మహిళలను అవమాన పరచడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి, వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఎం. నాగేశ్వరావు, అనంతుల మల్లేశం, మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, ఏఎంసీ మాజీ చైర్మెన్ సుంకరి మల్లేశం, బీఆర్ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు, ఎం. బాల నరసయ్య, కౌన్సిలర్ సతీష్ గౌడ్, యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య, మండల,పట్టణ కార్యదర్శులు కోతి దాసు, బురగోని తిరుపతి గౌడ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు తాడెం రంజిత తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -దుబ్బాక

అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి మహిళా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అవమానిస్తూ మాట్లాడడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని బస్టాండ్ ఎదుట సీఎం దిష్టిబొమ్మను





దహనం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను అగౌరపరిచేలా మాట్లాడారని వెంటనే సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, రొట్టె రాజమౌళి, కౌన్సిలర్లు బత్తుల స్వామి, నందాల శ్రీజ శ్రీకాంత్, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌలు రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాలి

- రైతులకు రైతుబంధు, రైతుభరోసా తక్షణమే ఇవ్వాలి



నవతెలంగాణ- మెదక్ టౌన్

మెదక్ జిల్లా కేంద్రంలోని కేవలం కిషన్ భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. దేవయ్య, కే మల్లేశం మాట్లాడుతూ జిల్లాలో కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు కట్టుబడి సాయం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కౌలు రైతులు సుమారుగా 7వేల మంది ఉన్నారని అన్నారు. జిల్లాలో రైతుబంధు, రైతు భరోసా పెట్టుబడి సాయం ఇవ్వకపోవడం వల్ల రైతులు ప్రయివేటు ఫైనాన్సులో వ్యక్తుల దగ్గర అప్పుల కోసం ఎగబడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతుల వద్ద పెట్టుబడి లేక పంటలు కొంత మంది వేయకుండా ఇబ్బందుల గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై ప్రేమ ఉందని చెబుతూ రైతులను అప్పుల ఊబిలోకి నెట్టుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కౌలు రైతులకు పెట్టుబడి సాయం రూ.12 వేలు చెల్లించాలని, రైతుల ఖాతాలోకి రైతు బంధు, భరోసా తక్షణమే జమ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు అమలు చేయాలని, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం ఇస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా రైతులను ఏకం చేసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జిల్లా ఉపాధ్యక్షురాలు నాగమణి, నాయకులు వెంకటి, గంగయ్య, యాదగిరి, పాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు ఇచ్చిన నీతి ఆయోగ్

- అటల్ మారథాన్‌లో సెయింట్ మేరీస్ విద్యార్థుల ఎంపిక
- పేరు ప్రఖ్యాతులు జిల్లాకే గర్వకారణం
- కరస్పాండెంట్ గోపు ఇన్నా రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

భారత దేశ వ్యాప్తంగా నిర్వహించిన అటల్ మారథాన్ 2023-24 కాంపిటీషన్‌లో సెయింట్ మేరీస్ విద్యార్థుల ప్రయోగం నీటి ఆయోగ్ ఎంపిక చేయడం సిద్దిపేట జిల్లాకి గర్వకారణమని పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి పేర్కొన్నారు. గురువారం తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ వ్యాప్తంగా టాప్ 500 టీంలు పాల్గొన్నాయన్నారు. అందులో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీలో సెయింట్ మేరిస్ విద్యానికేతన్ హైస్కూల్ సీబీఎస్ఈకి చెందిన పదో తరగతి విద్యార్థుల ప్రతిభ ఎంపిక కావడం సంతోషకారమన్నారు. ఈ ప్రతిభ కనబరిచిన వి.సుహిత, ఎం. వైష్ణవి రుపోందించిన ప్రాజెక్టు వాక్‌అవె బ్రిడ్జ్ ఫర్ పీపుల్ ఎంపికైందన్నారు. ఈ ప్రాజెక్టు ప్రజలు రైల్వే స్టేషన్‌లో ఒక ప్లాట్ ఫామ్ నుంచి మరో ప్లాట్ ఫామ్‌కి మారడంలో ఇబ్బందిని దూరం చేయడానికి రూపొందించరన్నారు. అంతేకాకుండా ఏఐఎం, అటల్ ఇన్నోవేషన్ మిషన్, ప్రయోగాలకు నీతి ఆయోగ్ వారు ఉత్తమ ప్రాజెక్టులుగా ఎంపిక చేశారన్నారు. విద్యార్థులు ఇంత ప్రతిభను ఇంత ప్రతిభను కనబరచడంలో గైడ్‌గా పనిచేసిన టీచర్ నాగలక్ష్మిని, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను అభినందించమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల పాఠశాల డైరెక్టర్ థామస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ పాల్ రెడ్డి, రాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసులపై ఎస్పీ రివ్యూ మీటింగ్

నవతెలంగాణ-సంగారెడ్డి

ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసులకు సంబంధించి జిల్లా పోలీసు కార్యాలయంలో డీఎస్పీలతో ఎస్పీ చెన్నూరి రూపేష్ గురువారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసులో ఇన్వెస్టిగేషన్ వేగవంతం చేయాలన్నారు. నాణ్యమైన ఇన్వెస్టిగేషన్‌ను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ఈ కేసులలో సంబంధిత పత్రాలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపీ, బాధితులకు అందాల్సిన నష్టపరిహారం త్వరగా అందేవిధంగా చూడాలని ఆదేశించారు.సైబర్ నేరస్తులను పీటీ వారెంట్ ద్వారా కోర్టులో ప్రవేశపెట్టి, బాధితులు కోల్పోయిన/ హెూల్డ్ చేయబడిన డబ్బు కోర్టు ద్వారా బాధితులకు రీఫండ్ అయ్యే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ నిషేధిత గుట్కా, సిగరేట్స్, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఎలాంటివి జిల్లా నుంచి అక్రమ రవాణా జరగకుండా తరచూ వెహికిల్ చెక్కింగ్ నిర్వహించే విధంగా ఎస్‌హెచ్‌ఓలకు సూచించాలన్నారు. ముఖ్యంగా ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పుపై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ. ఎ.సంజీవరావ్, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, జహీరాబాద్ డీఎస్పీ రామ్ మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

భూములు కాపాడాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ పట్టణంలో విలువైన ప్రభుత్వ భూములను అధికారులు కాపాడాలని కౌన్సిలర్లు యూసుఫ్ అలీ, మల్లేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ మాధురికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమీన్‌పూర్ పట్టణంలోని సర్వేనెంబర్ 993, 994, 630లో ఉన్న ప్రభుత్వ భూములను కొంతమంది కబ్జాదారులు రాత్రికి రాత్రి కబ్జాలు చేసి పేదలకు అమ్ముకుంటున్నారన్నారు. రూ.15 లక్షల నుంచి 20 లక్షలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నప్పటికీ.. అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రభుత్వ స్థలాల కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

డాగ్ స్క్వాడ్‌తో వాహన తనిఖీ

నవతెలంగాణ-న్యాల్‌కల్ :ఎస్పీ ఆదేశాలతో మండల పరిధిలోని గంగ్వార్ చౌరస్తాలో జిల్లా డాగ్ స్క్వాడ్‌తో గురువారం వాహనాల తనిఖీ చేపటారు. ఈ సందర్భంగా జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు మాట్లాడుతూ.. జహీరాబాద్-బీదర్ రోడ్డులో రూరల్ సర్కిల్ హద్నూర్ , రాహికోడ్, ఝురాసంఘం పోలీసులతో మెగా వాహనాల తనిఖీ చేపట్టినట్టు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి వాహనాలకు సరైన పత్రాలు లేని, నెంబర్ ప్లేట్ లేకుండా ఉన్న పది వాహనాలు, ఒక కారు సీజ్ చేసినట్టు చెప్పారు.

చిన్నచిల్మెడలో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-మునిపల్లి

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని చిన్నచిల్మెడ అంగన్వాడి టీచర్ మీనాక్షి ఆధ్వర్యంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మీనాక్షి మాట్లాడుతూ.. బిడ్డకు పాలివ్వడం వల్ల తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అదేవిధంగా తల్లికి రొమ్ము క్యాన్సర్ లాంటివి రాదని తెలిపారు.. ఈసందర్భంగా తల్లులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా, పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల అభివృద్ధికి పాటు పడతా

- మాడబోయిన రాజు



నవ తెలంగాణ- దుబ్బాక

ముదిరాజ్ సామాజిక వర్గ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా పాటుపడతానని దుబ్బాక ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడు మాడబోయిన రాజు చెప్పారు. రిజర్వేషన్లలో తమకు వాటాపరంగా అన్యాయం జరుగుతుందని, ముదిరాజులను బీసీ డీ నుంచి బీసీ ఏ కి మార్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ముదిరాజ్ సంఘానికి జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో మాడ బోయిన రాజు నూతన అధ్యక్షుడిగా గెలుపొందని ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కేసుగారి రాములు, పాండీ అధ్యక్షులు దేవుని రాజు, ట్రస్మ దుబ్బాక మండల అధ్యక్షుడు కే.రవీందర్ తెలిపారు. ఈ ఎన్నికల్లో డీ.భాస్కర్, డీ.శ్రీను, టీ.మల్లేశం, పీ.రవి, జే.మల్లయ్య, డీ.లస్మయ్య, సీహెచ్ నర్సింలు, ఎం.యాదగిరి, జీ.బాలనర్సు, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలానికి నూతన ఎస్ఐగా బాధ్యతలు ఎస్ఐ విజయ భాస్కర్‌ను గురువారం బీఆర్ఎస్ నాయకులు కలిసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ లింగాల సాయన్న, రామవరం మాజీ ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎడబోయిన మధుసూదన్ రెడ్డి, నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, పొన్న గంగాధర్, రచ్చ సత్యనారాయణ, గడ్డమిది సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ పీసీ మండల అధ్యక్షుడిగా గుండెల్లి అశోక్ యాదవ్



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ నంగునూరు మండల అధ్యక్షునిగా గుండెల్లి అశోక్ యాదవ్ ఎన్నికయ్యారు. జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశానుసారంగా జాతీయ ఉపాధ్యక్షుడు ఏటి ఆంజనేయులు గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుండెల్లి అశోక్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత ఇచ్చినటువంటి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా కమిటీకి ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలియజేశారు. నాకిచ్చినటువంటి బాధ్యతను ఎలాంటి అవరోధాలు లేకుండా సంస్థకు చెడ్డ పేరు రాకుండా నా శక్తి సామర్థ్యాల మేరకు కష్టపడి పనిచేసి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీని బలోపేతం చేస్తానని అలాగే అతి త్వరలోనే నంగునూరు మండల కమిటీని పూర్తిగా నియమిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కందారం యాదగిరి, బసవరాజు చింటూ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిని ఘన సన్మానం



నవతెలంగాణ-తొగుట

గ్రామ పంచాయితీకి యెనలేని సేవలు అందించిన పంచాయతీ కార్యదర్శి నరసింగరావుకి అభినందనాలు తెలిజేస్తూ, మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు, మాజీ ఉప సర్పంచ్ బండకాడి గణేష్‌లు గురువారం వెంకట్రావు పేట పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించి ఎన్సాన్ పల్లికి బదిలీపై వెల్లిన నరసింగరావును ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీకి యెనలేని సేవలు అందించి, అందరినీ కలుపుకొని పనులు చేసి మంచి గుర్తింపు పొందారని అన్నారు. మునుముందు ఉన్నత పదవులు పొందాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. నూతన కార్యదర్శి రవీందర్ కు స్వాగిస్తున్నామని శాలువాతో సత్కరించారు. హెల్త్ అసిస్టెంట్ రాములు, అంగన్వాడీ టీచర్ స్వప్న, ఆశా కార్యకర్తలు భాగ్యలక్ష్మి, వినోద, వెలుగు సీఏలు మమత, బుజ్జి, గ్రామ పంచాయితీ సిబ్బంది స్వామి, బాల స్వామి, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

- బీఆర్ఎస్వీ మండల కోఆర్డినేటర్ తప్పెట పరుశరాములు



నవతెలంగాణ-నంగునూరు

ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పును స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్వీ మండల కోఆర్డినేటర్ తప్పెట పరుశరాములు పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ సమస్యకు పరిష్కారం లభించి ఎన్నో ఏళ్ల పోరాటానికి ఫలితం లభించిందని తెలిపారు. ఎన్నో త్యాగాలకు గౌరవం దక్కిందని, దశాబ్దాల కల నెరవేరి మాదిగ, మాదిగ ఉపకులాలకు, దళితులకు ఇది పండుగ రోజన్నారు. ఇంటింటా సంబురాలు చేసుకునే రోజు ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తెలంగాణ ఉద్యమం నుంచే బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశంలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి పంపించారని చెప్పారు.

పోచయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది

- మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లిభాస్కర్



నవతెలంగాణ-గజ్వేల్

తనకు భూమి పట్టా ఇవ్వలేదని రైతు పోచయ్య గుండెపోటుతో మృతి చెందిన బాధాకరమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్ పల్లిలో పోచయ్య కుటుంబాన్ని ఆయన పరమర్శించారు. ఈ సందర్భంగా పల్లిభాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటుందని పేర్కొన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దృష్టికి తీసుకుపోయి కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రైతుల భూములు తీసుకొని భూమికి భూమి ఇవ్వలేదని దీంతో అనేక మంది రైతులు ప్రాణాలు తీసుకుంటున్నారని ఆవేదన చెందారు. రైతు గుండెపోటుతో చనిపోవడం దీనికి గత ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్మాణానికి భూములు తీసుకున్న గత ప్రభుత్వం భూమికి భూమి ఇవ్వాలని తాము ఆ పార్టీలో ఉండగా చెప్పిన పట్టించుకోలేదని పేర్కొన్నారు. గజ్వేల్‌లో నిర్వాసితులకు ఇండ్లు నిర్మించినప్పటికీ ఎలాంటి వసతులు లేవని అన్నారు. రైతు పోచయ్య వద్ద నాలుగెకరాల భూమి తీసుకున్నప్పుడు భూమి మరోచోట ఇవ్వవచ్చని అయినా గత ప్రభుత్వం నిర్వాసితుల గోడును పట్టించుకోలేదని చెప్పారు. నిర్వాసితుల పాపం తలిగే గత ప్రభుత్వం ఇంటికి పరిమితమైనట్లు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూ నిర్వాసితుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోతామని అన్నారు.

రాజీవ్ రహదారి పై స్టాపర్స్ ఏర్పాటు చేయాలి

- కుకునూరు పల్లి ఎస్ఐకి విద్యార్థుల ఫిర్యాదు



నవతెలంగాణ-కొండపాక

కొడకండ్ల ప్రభుత్వ పాఠశాల ముందు రాజీవ్ రహదారిపై సైన్ బోర్డ్స్ స్టాపర్స్ నిర్మించాలని కొడకండ్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ మధ్యాహ్న భోజన విరామ సమయంలో విద్యార్థులతో కలిసి కుక్కునూరుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ గ్రామంలోని కొండపోచమ్మ ఎక్స్ రోడ్డు వద్ద నుంచి చాలామంది విద్యార్థులు వస్తున్నారు. ప్రతిరోజు రకరకాలుగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయన్నారు. గురువారం రోజున విద్యార్థులతో వస్తున్నటువంటి ఆటో, త్రుటిలో ప్రమాదం తప్పిందన్నారు. పాఠశాలకు రావడానికి రోజు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది విద్యార్థులు రోడ్డు దాటలేక రోడ్డు లోపలనే ఉన్నటువంటి ప్రయివేట్ పాఠశాలకు వెళ్తున్నారు. మాకు డబ్బులు ఖర్చు పెట్టి చదివే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల ముందు సైన్ బోర్డులు, స్టాపర్స్ ఏర్పాటు చేయాలని కోరారు.

అద్వానంగా మారిన రోడ్డు

- వర్షాలకు ఇబ్బందులు పడుతున్న జనం
- ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వినతి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రామక్కపేట గ్రామం నుంచి పెద్ద చీకోడు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వర్షాల కారణంగా గుంతల మయంగా, అద్వానంగా మారింది. రోడ్లపై ఉన్న కంకర బయటకు తేలి ఆ గుంతలలో నీరు చేరడంతో కుంటలను తలపిస్తూన్నాయి. రాత్రి సమయంలో వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారిలో రాత్రి సమయంలో గతంలో అనేక రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నట్లు పలువురు వాహనదారులు, గ్రామస్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లను ఏర్పాటు చేసి ఎన్నో ఏళ్లు గడిచిన ప్రస్తుతం రోడ్లంతా ధ్వంసమై గుంతలు ఏర్పడి కంకర తేలి అద్వానంగా మారాయని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని రోడ్డు మరమ్మత్తులను చేపించాలంటూ పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. లేనిపక్షంలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరిగే అవకాశం ఉందని ప్రభుత్వం పాలకులు వెంటనే వీటిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. చిన్నపాటి వర్షాలకే ఇలా ఉంటే రానున్న వర్షాలకు ఇంకా ఎలా మారుతాయో అని అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్రస్థాయి క్లాసులు



నవతెలంగాణ-సిద్దిపేట

ఆగస్టు 17,18,19 తేదీల్లో సిద్దిపేట బీజెఆర్ భవనంలో పీడీఎస్‌యూ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్, ప్రధాన కార్యదర్శి ఎస్వీ.శ్రీకాంత్‌లు తెలిపారు. గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను చైతన్యవంతం చేసి, రాజకీయంగా తీర్చిదిద్దేందుకు ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. దీనికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల నుంచి వివిధ విశ్వవిద్యాలయాల నుంచి విద్యార్థి ప్రతినిధులు పాల్గొంటారని, వీరికి తరగతులు బోదించేందుకు ప్రొఫెసర్లు, మేధావులు సిద్దిపేటకు రానున్నారని తెలిపారు. విశ్రాంతి ఉపాధ్యాయులు జాన్ వెస్లీ, సత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యా వైజ్ఞానిక రాజకీయ అంశాల పై అవగాహన పెంచుకోవాలని, విద్యారంగంలో వస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించే బలమైన శక్తిగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కొంపెల్లి విజయ్ కుమార్, పీడీఎస్‌యూ విద్యార్థి నాయకులు రాణా ప్రతాప్ ,గ్యార గణేష్, కుమార్, నిరంజన్, దేవులపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మృతి చెందిన నల్ల శ్రీధర్

- అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎఫ్డీసీ వంటేరు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ మండలంలోని రిమ్మనగూడ గ్రామానికి చెందిన నల్ల శ్రీధర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. గురువారం శ్రీధర్ నివాసానికి మాజీ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి వెళ్లారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. అనంతరం శ్రీధర్ ప్రతి ఒక్కరితో స్నేహభావంగా కలుపుకొలుపుగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి మనిషి మృతిచెందడం చాలా బాధాకరమన్నారు. అనంతరం అంతిమ సంస్కరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హాజ విరాసత్, రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, గజ్వేల్ మాజీ జెడ్పీటీసీ బొల్లారం ఎల్లయ్య, కృష్ణారెడ్డి, బట్టి జగపతి, పరుచూరి రాజు, విట్టల్, వీరేశం, చింత కుమార్, చింత శ్రీనివాస్, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-సిద్ది పేట

పట్టణ పరిధిలోని స్థానిక హనుమాన్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి సీతాబాలు ఆధ్వర్యంలో అనారోగ్యం మృతి చెందిన నందిగామ ప్రభాకర్ గౌడ్ కుటుంబానికి బియ్యం, నగదును గురువారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చారని అన్నారు. రైతు రుణమాఫీతో పేద రైతులకు ఎంతో మేలు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వార్డు ప్రజలు జెంగిటి బాలరాజు, పరుశరాములు, రాజు, నవీన్ పాల్గొన్నారు.

అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం

- బీజేపీ రాష్ట్ర నాయకులు చింతల అరుణ్ రెడ్డి



నవతెలంగాణ -ములుగు

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ములుగు మండల్‌లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని బీజేపీ రాష్ట్ర నాయకులు చింతల అరుణ్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి మోడీ, కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి ఆదేశాలు పాటిస్తూ ములుగు మండలంలో పార్టీని బలోపేతం చేస్తున్నామని అన్నారు. ములుగు జడ్పీటీసీతో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ స్థానాన్ని కైవాసం చేసుకుంటామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. డొక్కు బస్సులతో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టారని విమర్శించారు. మిగతా పథకాలు కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుని స్వాగతిస్తున్నాము



నవతెలంగాణ-నిజాంపేట

అణగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగిందనీ, సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుని స్వాగతిస్తున్నామని బీజేపీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్, నిజాంపేట్ తాజా మాజీ జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్ర తీర్పు ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఎస్సీ వర్గీకరణతో ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మోదీ ఎంతో కృషి చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీజేపీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మంద కృష్ణ మాదిగను కలిసి శుభాభివందనలు తెలిపారు.

రంగంపేటలో తల్లిపాల వారోత్సవాలు



నవతెలంగాణ-కొల్చారం: మండలంలోని రంగంపేట అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ సూపర్వైజర్ సంతోష ఆద్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు తల్లిపాల విశిష్టత పై అంగన్వాడీ సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిన్నపిల్లల బరువు, ఎత్తును కొలతలు వేశారు. శిశువు పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, తద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదగడానికి ఆస్కారం వుంటుందని తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారపదార్థాలపై పలు సూచనలు చేశారు. వారం రోజుల పాటు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తామని తద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సంతోష, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.